ప్రజాశక్తి

శనివారం 11 నవంబరు 2023 | 8 పేజీలు




ఎన్‌టిఆర్ | కృష్ణా

ఉత్సాహంగా ముగిసిన ప్రజారక్షణ భేరి బస్సు యాత్ర

- చల్లపల్లి జమీందారీ వ్యతిరేక పోరాట వీరులకు ఘన నివాళి
- బైక్ ర్యాలీలతో పలు చోట్ల ఘన స్వాగతం

శ్రీకాకుళం జిల్లా మందసలో ఈనెల 2వ తేదీన ప్రారంభమైన సిపిఎం ప్రజారక్షణ భేరి యాత్ర ఉత్సాహంగా ముగిసింది. పలు చోట్ల యాత్ర బృందానికి పార్టీ, ప్రజాసంఘాల శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. శు



తాడిగడపలో మాట్లాడుతున్న కె.లోకనాథం



విజయవాడ సభలో మాట్లాడుతున్న సిహెచ్.బాబూరావు

క్రవారం ఉదయం దివితాలూకా ప్రాంతంలో జరిగిన జమిందారీ వ్యతిరేక భూ పోరాటంలో ప్రాణాలర్పించిన చల్లపల్లిలోని 42 మంది అమర వీరుల స్తూపం వద్ద నివాళులర్పించిన అనంతరం యాత్ర ప్రారంభమైంది. ఈసందర్భంగా చల్లపల్లి అమరవీరుల స్తూపానికి పూలమాలలు వేశారు. పార్టీ నేతలు, కార్యకర్తలు పేరు పేరునా అమర వీరులకు జోహార్లర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈసందర్భంగా అమర స్థూపం వద్ద చల్లపల్లి నారాయణరావు, చలసాని జగన్నాధరావు, గుంటూరు బాపనయ్య సహచరులు, సిపిఎం సీనియర్ నాయకులు దాసి కోటేశ్వరరావు సిపిఎం పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ యాత్ర పామర్రు, ఉయ్యూరు, కంకిపాడు, తాడిగడప మీదుగా విజయవాడ చేరుకుంది. రాణిగారితోటలో నిర్వహించిన సభతో యాత్ర ఉత్సాహంగా ముగిసింది.

(పూర్తి వివరాలు మెయిన్, టాబ్లాయిడ్ లోపలి పేజీల్లో)

డేవిడ్ ఆశయ సాధనకు కృషి

సంతాప సభలో సిపిఎం రాష్ట్ర నేతలు బాబూరావు, ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి-విజయవాడ : డేవిడ్ ఆశయసాధనకు కృషిచేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, వి.ఉమామహేశ్వరరావు అన్నారు. అనారోగ్యంతో మృతిచెందిన కార్మిక నేత, మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నగర ప్రధాన కార్యదర్శి ఎం.డేవిడ్ అంత్యక్రియలు శుక్రవారం సింగ్‌నగర్ వాంబేకాలనీలోని శ్మశానవాటికలో ముగిశాయి. ఈ సందర్భంగా వాంబేకాలనీ శ్మశాన వాటిక వద్ద సిపిఎం సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి భూపతి రమణారావు అధ్యక్షతన జరిగిన సంతాప సభలో బాబూరావు మాట్లాడుతూ డేవిడ్ ఆశయాలను నెరవేర్చడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అన్నారు. కార్మిక, యువజన, ప్రజానాయకుడిగా అంచలంచెలుగా డేవిడ్ ఎదిగారన్నారు. కార్మికుల సమస్యలపై నిరంతరం పని చేస్తూ ఉండేవారన్నారు. ఉదయం ఐదు గంటలకే (మిగతా 6లో)



డేవిడ్ అంతిమయాత్ర దృశ్యం

కుమారుడి మరణంతో ఆగిన తల్లి గుండె

మున్నలూరులో తీవ్ర విషాదం

ప్రజాశక్తి - కంచికచర్ల : బంధువుల వివాహానికి వెళ్లిన కుమారుడు ప్రమాదవశాత్తూ మున్నేరులో పడి మరణించాడన్న వార్త విన్న తల్లి కూడా గుండె ఆగి కుప్పకూలి మరణించడం...ఆ కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఎన్‌టిఆర్ జిల్లా కంచికచర్ల మండలం మున్నలూరు గ్రామానికి చెందిన కొంగర నాగరాజు (42) బంధువుల వివాహానికి వెళుతున్నానని చెప్పి గురువారం ఉదయం




మున్నేరు అవతలను ఉన్న చింతలపాడు గ్రామానికి వెళ్లాడు. అయితే రాత్రయినా తిరిగి రాకపోవటంతో భయాందోళనలకు (మిగతా 6లో)



కర్నాటక హోం మంత్రికి ఘన స్వాగతం

ప్రజాశక్తి - గన్నవరం

కర్నాటక హోం మంత్రి డి.కె.శివకుమార్ శుక్రవారం గన్నవరం విమానాశ్రయానికి వచ్చారు. ఎపిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి, సుంకర పద్మశ్రీ, తాంతియా కుమారి, కొలనుకొండ శివాజీ, జిల్లా అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు ఆయనకు పుష్ప గుచ్ఛాలు అందించి శాలువాలతో సత్కరించారు. అనంతరం తెలంగాణా ఎన్నికల నేపథ్యంలో శివకుమార్ కోదాడలో ఎన్నికల ప్రచారానికి రోడ్డు మార్గాన బయలుదేరి వెళ్లారు. ఆయనకు స్వాగతం పలికేందుకు వచ్చిన యువకులను పోలీసులు విమానాశ్రయంలోకి వెళ్లకుండా నిలుపుదల చేశారు. దీంతో గేటు వద్ద కొద్దిసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది.

విద్యాధరపురం స్టేడియం స్థలంలో టపాసుల స్టాల్స్

వార్త 6లో

అందరికీ ఆరోగ్యం కోసమే 'ఆరోగ్య సురక్ష'


క్యాంప్‌లో వెలంపల్లి, మేయర్ భాగ్యలక్ష్మి

ప్రజాశక్తి - భవానీపురం : అందరికీ ఆరోగ్యం కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను నిర్వహిస్తున్నట్లు పశ్చిమ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు చెప్పారు. శుక్రవారం స్థానిక పశ్చిమ నియోజకవర్గంలోని 35,37,38,41,48 డివిజన్లలో 5 సచివాలయాల పరిదిలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను వెలంపల్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతి రోజూ సచివాలయం పరిధిలో ఉన్న అందరికీ వైద్యం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన బాగ్యలక్ష్మి,ఆయా డివిజన్ల కార్పొరేటర్లు మండేపూడి చటర్జీ,షేక్ రెహముతున్నిసా, పాల్గొన్నారు.

పంటల నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి - వత్సవాయి : ప్రతి రైతు రైతు భరోసా కేంద్రాల వద్ద పంట నమోదు చేయించుకోవాలని జగ్గయ్యపేట సహా సంచాలకులు ఎడిఎ భవాని అన్నారు. మండల కేంద్రంలో గ్రామ సచివాలయంలో 2023 సంవత్సరం ఖరీదు సంబంధించి ఈ కార్తీక్ యాప్ తెలియ పరచేందుకు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 26 గ్రామాల్లో రైతులు పంట నమోదు చేసుకున్న వారందరికీ ప్రభుత్వం ద్వారా పంట నమోదు ధ్రువీకరణ పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. మండలంలో 7,111 మంది రైతులు పంట నమోదు చేయించుకున్నారని తెలిపారు వారికి నమోదు నమోదు ధ్రువీకరణ పత్రాలు త్వరలో అందిస్తామన్నారు.

బాణాసంచా దుకాణాల పరిశీలన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన దీపావళి మతాబు సామానుల షాపులను ఎసిపి కె.జనార్ధన్ నాయుడు గురువారం రాత్రి ఆకస్మికంగా పరిశీలించారు. దుకాణదారులు పాటించాల్సిన జాగ్రత్తలపై ఆరా తీశారు. అలాగే అమ్మకాలకు సంబంధించిన పత్రాలను పరిశీలించారు. దుకాణాల దగ్గర ఫైర్ సేఫ్టీ, డ్రమ్ములతో నీరు, నో స్మోకింగ్ బోర్డులు తప్పనిసరిగా ఉండాలన్నారు. సామాగ్రి అమ్మేటప్పుడు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దుకాణదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జాగ్రత్తలు పాటిస్తూ అమ్మకాలు జరపాలని ఎసిపి జనార్ధన్ నాయుడు సూచనలు జారీ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ అనుమతులు లేకుండా బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేస్తే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. కేవలం మూడు రోజులు మాత్రమే అనుమతులు ఉన్నాయన్నారు. ఈ తనిఖీల్లో పట్టణ ఎస్ఐ రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ విజిలెన్స్ దాడుల్లో రూ.4.50లక్షల జరిమానా

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు రూరల్ మండల పరిధిలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం విజిలెన్సు దాడుల్లో సుమారు రూ.4.50 లక్షలు జరిమానా విధించినట్లు తిరువూరు డివిజన్ విద్యుత్ శాఖ ఎడిఇ పి.రామకష్ణ తెలిపారు. తిరువూరు రూరల్ మండల పరిధిలో విద్యుత్ వినియోగదారుల గహాలు, వాణిజ్య సముదాయాలపై విజిలెన్సు ఇఇ కె.వెంకటేశ్వర్లు అధ్వర్యంలో అధికారులు, సిబ్బంది ఆకస్మిక తనిఖీ నిర్వహించారని చెప్పారు. 39 బృందాలుగా ఏర్పడి 2315 గహ సర్వీస్‌లు, 96 వాణి జ్య సముదాయాల సర్వీసులను తనిఖీ చేసి వాటిలో 137 సర్వీసులకు అదనపు లోడ్ 225 కిలో వాట్‌లు మొత్తానికి రూ.4.50 లక్షల వరకు జరిమానా విధించామన్నారు. విద్యుత్ చౌర్యం చట్టరీత్య నేరమని, చౌర్యం చేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

169 క్లస్టర్ ఆర్‌బికెల ద్వారా ధాన్యం కొనుగోలు

ప్రజాశక్తి - మైలవరం : జిల్లాలో 169 క్లస్టర్‌లోని 220 ఆర్బికేల్ ద్వారా 2023-24 సంవత్సరానికి సంబంధించి రైతుల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేయనున్నట్లు సివిల్ సప్లై జిల్లా అధికారి జి.వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక లక్కిరెడ్డి హనుమరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఆర్.బికెలలో కొత్తగా నియమించబడిన టెక్నికల్ అసిస్టెంట్లకు, డాటా ఎంట్రీ ఆపరేటర్లకు, హెల్పర్లు, ప్రోక్యూర్‌మెంట్ సపోర్టింగ్ ఏజెన్సీల ఇన్‌ఛార్జిలు, గ్రామ వ్యవసాయ సహాయకులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులుకు ధాన్యం కొనుగోలుపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఏ గ్రేడ్ రకానికి రూ 2023, సాధారణ రకానికి రూ2180 మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించిందన్నారు.ఏవైనా ఇబ్బందులు ఉంటే 8125616246 నెంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కోతుల దాడిలో బాలుడికి తీవ్ర గాయాలు



ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం : పశ్చిమ ఇబ్రహీంపట్నంలో కోతుల బెడదతో శుక్రవారం బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. పశ్చిమ ఇబ్రహీంపట్నంలో ఇంటి ముందు ఆడుకుంటున్న మనోజ్ సాయి (12) పై దాడి చేసి తీవ్ర గాయాల పాలు చేశాయి కోతులు. ఇప్పటికే కోతులు ఎవరిపై ఎప్పుడు దాడి చేస్తాయే తెలీక భయాందోళనలో జీవిస్తున్నారు. ఈ ఘటనతో మరింత భయాందోళనకు గురవుతున్నారు. గాయపడిన బాలుడు ప్రస్తుతం ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. గతంలో కూడా పలువురిపై కోతులు దాడి చేసిన సంఘటనలున్నాయి. ఎన్నిసార్లు అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో వీటిని భయపెట్టడానికి కొండముచ్చును గ్రామంలో తిప్పేవారని కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కోతుల బెడద నుండి కాపాడాలని కోరుతున్నారు.

డప్పుకళాకారులకు గుర్తింపుకార్డులివ్వాలి


అధికారికి వినతిపత్రం అందజేస్తున్న డప్పుకళాకారులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: దళితులైన డప్పు కళాకారులు పోరాడి సాధించుకున్న ప్రభుత్వ గుర్తింపు కార్డులను గతంలో లాగానే జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి (భాషా సాంస్కృతిక శాఖ) ద్వారానే ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కుటుంబరావు డిమాండ్ చేశారు. మండలంలోని చిల్లకల్లు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల అభివద్ధి అధికారి రమేష్ బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబరావు మాట్లాడుతూ భారత సమాజంలో అత్యంత పురాతన కళగా వున్న డప్పు కళ దళితుల వత్తి కళగా వున్న కారణంగా దళితులే కాదు, దళిత కళ కూడా అంటరానిదై ప్రభుత్వ గుర్తింపు లేకుండా కొనసాగిందన్నారు. 2006 నుండి ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పోరాట ఫలితంగా 2013లో డప్పు కళాకారులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులను సాధించుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో డప్పు కళాకారులకు మద్దతుగా సిపిఎం మండల పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి, జె.వెంకటరావు, డప్పు కళాకారుల సంఘం నాయకులు జి.ఆదాం, పాల్గొన్నారు.

చెకుముకి పోటీలు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం: రెడ్డిగూడెం మండలం నుండి పాటశాల స్థాయిలో నిర్వహించిన చెకుముకి పోటీ పరీక్షలో 8,9,10 తరగతి విద్యార్థులు 1115 మంది పాల్గొన్నారు. మండలంలోని అన్ని హైస్కూల్స్ నుండి విద్యార్థులు పాల్గొన్నట్లు జెవివి మండల కన్వీనర్ జి.మల్లికార్జున రెడ్డి తెలిపారు.**తిరువూరు :** సమగ్ర శిక్షా అభియాన్ సౌజన్యంతో విద్యార్థులలో శాస్త్రీ య దక్పథాన్ని పెంచడానికి జనవిజ్ఞానవేదిక ఆధ్వ ర్యంలో శుక్రవారం పాఠశాల స్థాయిలో నిర్వహించిన చెకుముకి పరీక్షకు విశేష స్పందన లభించిందని జెవివి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.సుధాకర్, డి.సుదర్శన్ తెలిపారు. మండల పరిధిలోని 18 ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల నుండి 8,9,10వ తరగతి చదువుతున్న 2 వేల మంది విద్యార్థులు హాజరయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెవివి ప్రతినిధులు పి.శీనయ్య, కె.పాపారావు, ఎస్ డి.సుభానీ, పి.వి శరత్ బాబు తదితరులు పర్యవేక్షించారు. **మైలవరం :** స్థానిక బాలిక ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆంగ్ల ఉపాధ్యాయులు ఎస్ఎస్.ఆనంద్ నేతత్వంలో చెకుముకి పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సైన్స్ పట్ల అవగాహన కల్పించి మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని వివరించారు. వరల్డ్ సైన్స్‌డే ని శుక్రవారం స్థానిక లక్కిరెడ్డి అనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. వివిధ శాస్త్ర విషయాలపై 18కి పైగా విద్యార్థులు ప్రదర్శనలు ప్రద ర్శిం చారు. ఈ సందర్భంగా విద్యా ర్థులకు పోటీలు నిర్వహించి బహు మతులు అంద జేశారు. ఈ కార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఇళ్లరవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


రెడ్డిగూడెంలో

పలుచోట్ల 'ఎపికి సిఎం జగనే ఎందుకు కావాలి'


మైలవరంలో...


ఇబ్రహీంటపట్నంలో...

ప్రజాశక్తి - గంపలగూడెం: ఎపికి సిఎం జగనే ఎందుకు కావాలి అనే అంశంపై పలుచోట్ల కార్యక్రమాలు నిర్వహించారు. అవినీతి లేని పాలన అందిస్తున్న జగన్ కావాలో.. గత ప్రభుత్వ పెత్తందారి పాలన కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలంటూ ప్రజలకు సవాలు విసురుతున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణ నిధి కనుమూరులో శుక్రవారం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామంలో ఇప్పటివరకు అందిన వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించిన వివరాలను పబ్లిక్ బ్యానర్‌పై చూపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చావా వెంకటేశ్వరరావు, వతదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** పట్టణంలోని 4వ సచివాలయం ధనంబోర్డ్, విద్యానగర్ నందు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గం పరిశీలకులు నూతలపాటి హనుమయ్య, నియోజకవర్గ యువనాయకులు సామినేని వెంకటకష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పాల్గొన్నారు.**మైలవరం :** స్థానిక సచివాలయం-2 పరిధిలో శుక్రవారం సర్పంచ్ మంజు భార్గవి అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్, కార్యక్రమంతో పాటు సచివాలయ పరిధిలో జరిగిన అభివద్ధి సంక్షేమ పథకాల డిస్ప్లేను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మాట్లాడారు. **వత్సవాయి :** చంద్రబాబు చిన్నాభిన్నం చేసిన వ్యవస్థను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గాడిలో పెట్టారని రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను అన్నారు. మండలంలోని భీమవరం గ్రామంలో గ్రామ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను, నియోజకవర్గ పరిశీలకులు నూతలపాటి హనుమయ్య గ్రామ పార్టీ నాయకులు గుండం రంగారెడ్డి, కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ అవినీతి లేని పాలన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, ఎంపీపీ కోలుసు రమాదేవి, గ్రామ సర్పంచి బీమాల వెంకట సుజాత, పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం:** మైలవరం శాసనసభ్యులు వసంత వెంకటకష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం లో భాగంగా ఇబ్రహీంపట్నం సచివాలయం - 2 పరిధిలోని 14 వ వార్డు శక్తి నగర్ ప్రాంతంలో శుక్రవారం ప్రతి గడప గడప వద్దకు వెళ్లి గత ప్రభుత్వంకి మన ప్రభుత్వానికి గల తేడాని వివరించి, రాబోయే ఎన్నికలలో మరలా మన జగనన్ననే గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపాలిటీ వైయస్ ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలు వాలంటీర్స్, గహ సారథులు, తదితరులు పాల్గొన్నారు.


వత్సవాయిలో...

నేడు డయల్ యువర్ డిఎం

ప్రజాశక్తి - భవానీపురం : విద్యాధరపురం డిపో పరిధిలో సిటీ బస్సుల నిర్వహణపై ప్రయాణికుల సూచనలు, సలహాలు, సమస్యలపై ఈనెల 11వ తేదీ శనివారం ఉదయం 11.00 నుండి 12.00 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ సుబ్రహ్మణ్యేశ్వరరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రయాణికులు 9959225458 నంబరుకు ఫోన్ చేసి సమస్యలు, సూచనలు, ఫిర్యాదులను తెలియజేయవచ్చునారు.

దీవెన ఫౌండేషన్ సాయం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కాళ్లు చేతులు చచ్చిబడిపోయి బ్రెయిన్ పనిచేయక మంచం మీదనే ఉంటూ జీవనం సాగిస్తున్న ఇబ్రహీం (15)కు దీవెన ఫౌండేషన్ ఆర్థిక సహాయం అందించింది. వివరాల్లోకి వెళ్తే సింగ్‌నగర్‌లో మస్తాన్‌వలి కుటుంబం నివాసం వుంటుంది. వీరి కుమారుడు డాబాపై నుండి పడి పోవటంతో కాళ్లు, చేతులు చచ్చుబడిపోయి మంచంలోనే జీవనం సాగిస్తున్నాడు. తండ్రి మస్తాన్ వల్లి రోజువారి కూలీగా జీవనం సాగిస్తుంటాడు. ఇబ్రహీం ఆస్పత్రి ఖర్చులకోసం దీవెన ఫౌండేషన్‌ను ఆశ్రయించగా ఫౌండేషన్ విజయవాడ సిటీ పోలీసు తరుపున సింగ్‌నగర్ కానిస్టేబుల్స్ డిఎన్ సురేష్, చందు ఈ ఆర్థికసాయం అందజేశారు.

బీమా నగదు అందజేత

ప్రజాశక్తి - నందిగామ : రోడ్డు ప్రమాదంలో పాక్షిక అంగవైకల్యం ఏర్పడిన వ్యక్తికి రూ.2.5 లక్షల వైఎస్ఆర్ బీమా మంజూరైన చెక్కును ఎంఎల్సి మొండితోక అరుణ్ కుమార్ శుక్రవారం అందజేశారు. నందిగామ పట్టణంలోని 8 వార్డు రైతు డౌన్‌కు చెందిన మేకపోతుల అంజికి ఏడు నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలు విరగటంతో మోకాలివరకు తొలగించారు. ఈ మేరకు మంజూరైన నగదు చెక్కును అందజేశారు.

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: గర్భిణులు సరైన పోషకాహారం తీసుకోవాలని, అప్పుడే తల్లి, పుట్టబోయే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. మండలంలోని చిల్లకల్లు పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం విక్కీ ఈవెంట్స్ ఆధ్వర్యంలో శ్రీ న్యూ యువజన నాట్యకళ మండలి పెద్దల సహాయంతో చిల్లకల్లు గ్రామానికి చెందిన 17 మంది గర్భిణీలకు సీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 55,607 అంగన్‌వాడీ కేంద్రాల్లోని దాదాపు 30.16 లక్షల మంది (గర్భిణులు, బాలింతలు), చిన్న పిల్లలకు ఏటా రూ.1863.11 కోట్ల వ్యయంతో చేపట్టిన వైఎస్సార్ సంపూర్ణ పోషణ, వైఎస్సార్ సంపూర్ణ పోషణ ప్లస్ పథకాలకు ఖర్చు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మండల శ్రీనివాస్ గౌడ్, ప్రభుత్వ హాస్పటల్ అభివద్ధి కమిటీ సభ్యులు కటారి హరిబాబు, పాల్గొన్నారు.


సీమంతం కార్యక్రమంలో సామినేని ఉదయభాను

విస్తృతంగా 'జగనన్నకు చెబుదాం' : కలెక్టర్

ప్రజాశక్తి-కంకిపాడు

ప్రతీ సమస్యకు మెరుగైన పరిష్కారం చూపడమే 'జగనన్నకు చెబుదాం' లక్ష్యమని కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పేర్కొన్నారు. 'జగనన్నకు చెబుదాం' మండల స్థాయి ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం శుక్రవారం స్థానిక శ్రీ కృష్ణ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి, కలెక్టర్, వివిధ శాఖల అధికారులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసంప్రజలు కలెక్టరేట్ వరకు రాకుండా మండలంలోనే అధికారులతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఈ కార్యక్రమంలో వచ్చిన అర్జీలు, ఇదివ రకు పెండింగ్లో ఉన్నవి క్రోడీకరించుకుని వాటి పరిష్కారానికి జిల్లా అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి అర్జీదారులతో మాట్లాడి తగిన విచారణ నిర్వహించి సమస్యను పరిష్కరిస్తారన్నారు. మొత్తం 106 అర్జీలు



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ రాజాబాబు

అందాయన్నారు. ముఖ్యంగా మండల పరిధిలో జగనన్న కాలనీలలో మౌలిక వసతులు, రోడ్లు, డ్రైనేజీ, భూ సమస్యలపై ఎక్కువగా అర్జీలు అందాయన్నారు. మండల పరిధిలో మూడు రహదారుల అభివృద్ధికి జిల్లా మినరల్ ఫండ్స్ నుండి 70 లక్షలు మంజూరు చేస్తామని, త్వరలో టెండర్లు పిలిచి అభివృద్ధి పనులు చేపడతామన్నారు. ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి మాట్లాడుతూ కంకిపాడు పాత మెయిన్ రోడ్డు అభివృద్ధికి టెండర్లు పిలుస్తామన్నారు. కోమటిగుంట లాకులు తెన్నేరు రహదారిని రు.50 లక్షలతో అభివృద్ధి చేయిస్తామన్నారు. అనంతరం జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకం కింద రైతులకు భూ హక్కు పత్రాలు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. వైఎస్ఆర్ జలకళ కింద రైతులకు రూ..2.63 లక్షల విలువైన నాలుగు సబ్మెర్సిబుల్ పంపు సెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో పెద్ది రోజా, ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మి, జడ్పిటిసి బాకీబాబు, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ తుమ్మల చంద్రశేఖర్, డైరెక్టర్ రామినేని రమాదేవి, ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ హిమబిందు, సర్పంచ్ బాకీ రమణ, ఉపసర్పంచ్ చిరంజీవి, ఉయ్యూరు ఆర్డీవో రాజు, జడ్పీ సీఈవో జ్యోతిబసు, డ్వామా పీడీ జీవి సూర్యనారాయణ, డిఎస్ఓ పార్వతి, డిఇఒ తాహెరా సుల్తానా పాల్గొన్నారు.



అభివృద్ధికి కృషి : వెనిగండ్ల

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: గ్రామాభివద్ధికి తమ వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని టిడిపి పార్టీ నాయకులు వెనిగండ్ల రాము అన్నారు. మండలంలోని కవుతరం గ్రామంలో శుక్రవారం వెనిగండ్ల రాము పర్యటించారు. అక్కడ ప్రజలు వారి సమస్యలను ఆయనకు వివరించారు. ముఖ్యంగా రోడ్ల సమస్యలు, గ్రామ సమస్యలు, మంచినీటి సమస్యలు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజులు మనకు మంచి రోజులు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కవుతవరం గ్రామ టీడీపి నాయకులు వడ్లమూడి దేశపతి, మల్లిపెద్ది సుబ్రహ్మణ్యం చౌదరి, బొల్లా అంకబాబు, బొల్లా తాతారావు, చిట్టిబొమ్మ రాజు, మద్దాల జోజి బాబు, కంచర్ల ప్రకాష్ (పాము), మద్దాల మంగాలు పాల్గొన్నారు.

బాపట్ల వెళ్లిన అధికారుల బృందం

ప్రజాశక్తి-చల్లపల్లి: గ్రామ పంచాయతీల సాధారణ పరిపాలన, గ్రామపంచాయతీల సొంతవనరుల అభివృద్ధి తదితర అంశాలపై శిక్షణకు జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారుల బృందం శుక్రవారం బాపట్ల వెళ్లారు. రాష్ట్రంలో 8 జిల్లాల బందాలకు బాపట్లలోని పంచాయతీ రాజ్..గ్రామీణాభివద్ధి శాఖ విస్తరణ శిక్షణా కేంద్రంలో రెండు రోజులు పాటు శిక్షణ జరుగనుంది. ఈ శిక్షణకు కష్ణాజిల్లా నుంచీ ఏడుగురు సభ్యులతో కూడిన బృందాన్ని ఎంపిక చేయగా అధికారులతో పాటు జిల్లాలో సర్పంచ్ ల కేటగిరీలో ఒకరిని ఎంపిక చేయాల్సి ఉండగా అందుకు చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారిని ఎంపిక చేయటం విశేషం. జిల్లా బృందంలో జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారి ఎస్.వి.నాగేశ్వర నాయక్, డీఎల్ పీవోలు ఐ.జ్యోతిర్మయి, జి.సంపత్కుమారి, ఈఓఆర్డిలు ఎస్.నవరత్నం, బి.అశోక్ పంచాయతీరాజ్ సెక్రటరీ(గ్రేడ్ 3) వై.సుబ్రహ్మణ్యేశ్వరరావు, చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: కవుతరం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో మెయింటెనెన్స్ నిమిత్తం ఈ నెల 11వ తేదీ శనివారం ఉదయం 8 నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఏఈ సుబ్బారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని వినియోగదారులు సహకరించాలని కోరారు.

పులిగడ్డలో వైసిపి జెండా దగ్ధం

ప్రజాశక్తి-అవనిగడ్డ: మండల పరిధిలోని పులిగడ్డ గ్రామంలో గురువారం రాత్రి పాతకోట గ్రామం వద్ద వైసిపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండాను కొందరు దుండగులు దగ్ధం చేశారు. దీంతో పాటు ఆ స్తంభానికి రాష్ట్ర పంచాయతీ సర్పంచుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు చిలకలపూడి పాపారావు ఫొటోతో కూడిన జనసేన జెండాను కట్టిన సంఘటన అవనిగడ్డలో సంచలనం సృష్టించింది. విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే రమేష్బాబు ఆ ప్రాంతానికి చేరుకుని జనసేన పార్టీ జెండాను తొలగించి వైసిపి జెండాను ఏర్పాటు చేయించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ వైసిపికి రోజురోజుకీ పెరుగుతున్న ప్రజాధరణను చూసి ఓర్వలేని ప్రతిపక్ష పార్టీ నేతలు నీచ రాజకీయాలకు ఒడిగడుతున్నారన్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ తమ ఉనికిని కాపాడుకునేందుకే టిడిపి, జనసేన కలిసి ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ



వైసిపి జెండాను ఏర్పాటు చేస్తున్న ఎమ్మెల్యే

చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీలు పులిగడ్డ పిచ్చేశ్వరరావు, దిడ్ల కిరణ్, పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్కుమార్, ఉపసర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. దీనిపై రాష్ట్ర పంచాయతీ సర్పంచుల సంక్షేమ సంఘం అధ్యక్షులు చిలకలపూడి పాపారావు విలేకరులతో మాట్లాడుతూ పాతకోటలో కొందరు దుండగులు వైసిపి జెండాను దించివేసి దానిని దగ్ధం చేసిన సంఘటనతో తనకు ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. తన రాజకీయ ఎదుగుదలను అడ్డుకోవాలనే ప్రయత్నాల్లో భాగంగానే ఉద్దేశపూర్వకంగానే ఈ సంఘటన చోటుచేసుకుందని అన్నారు.

శాశ్వత ప్రాతిపదికన బెయిలీ వంతెన నిర్మించాలి : సిపిఎం

ప్రజాశక్తి-మొవ్వ

అయినంపూడి డ్రైన్పై శిధిలావస్థకు చేరుతున్న బెయిలీ వంతెన స్థానంలో శాశ్వత ప్రాతిపదికన వంతెన నిర్మాణం చేపట్టాలని సిపిఎం నేతలు డిమాండ్ చేశారు. మొవ్వ మండలం కాజా గ్రామం వద్ద అయినంపూడి మురుగు డ్రైన్పై బెయిలీ వంతెనను సిపిఎం నేతలు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సీనియర్ నేత శీలం నారాయణరావు మాట్లాడుతూ తాత్కాలిక ప్రాతిపదికన బెయిలీ వంతెన ఏర్పాటు చేసి పది సంవత్సరాలు గడిచిందని నిర్వహణ సరిగా లేకపోవడం వల్ల ఆ వంతెన శిథిలావస్థలో ఉందన్నారు. పరిసర గ్రామాల ప్రజలు నిత్యం ఈ వంతెన మీద ఆధారపడి రాకపోకలు చేస్తారని ఇంత ముఖ్యమైన వంతెన పట్ల పాలకులు అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాప్రయోజనార్ధం ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు స్పందించి శిథిలావస్థకు



చేరిన బెయిలీ వంతెన స్థానంలో పూర్తిస్థాయిలో శాశ్వత నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.మురహరరెడ్డి, బత్తిన రామచంద్రరావు, మోహన్రావు రాయప్ప, కరుణాకర్రావు, వడ్డీ వెంకటేశ్వరరావు, బొలెం సుబ్రహ్మణ్యేశ్వరావు, కొడాలి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీపై ఆయిల్ ఇంజన్లు ఇవ్వాలి : ఎంపిపి



మాట్లాడుతున్న ఎంపిపి అనగాని రవి

ప్రజాశక్తి-గన్నవరం: రైతులకు సబ్సిడీపై ఆయిల్ ఇంజన్లు ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలని ఎంపీపీ అనగాని రవి అధికారులకు సూచించారు. శుక్రవారం గన్నవరం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది. మండల వ్యవసాయ అధికారి ఎన్ ఎల్ తేజస్వి అధ్యక్షత వహించారు. ఎంపీపీ రవి మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు సాగునీటి ఇబ్బందిని ఎదుర్కొంటున్నారని, ఆయిల్ ఇంజన్లు ఇస్తే కాలువల ద్వారా దూర ప్రాంతాల్లో ఉన్న పొలాలకు నీరు పెట్టుకోవడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. వర్షాల సమయంలో పంటలు కాపాడుకోవడానికి ఉపయోగపడే పరదాలు ఇవ్వాలన్నారు. పురుగు మందులు చల్లుకోవడానికి తైవాన్స్ పేర్లు సబ్సిడీ మీద ఇస్తే రైతులకు మేలు చేసినట్లు అవుతుందని చెప్పారు. ఈ విషయాలను జిల్లా స్థాయి అధికారుల దష్టికి తీసుకువెళ్లి రైతులకు ఉపయోగపడే సబ్సిడీ పథకాలను అందుబాటులోకి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కాసర్నేని గోపాలరావు, జెడ్పిటిసి ఏఈ రాణి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుపై అవగాహన

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం మండల వయవసాయ కార్యాలయ ప్రాంగణలో ఆర్బికె సిబ్బందికి, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పనిచేసే టెక్నికల్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ సహాయ సంచాలకులు సునీల్, వ్యవసాయ అధికారి లక్ష్మీ తేజస్వి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు కావాల్సిన పరికరాలు, తేమ శాతం, నాణ్యతా ప్రమాణాలు ఏ విధంగా పరిగణనలోకి తీసుకోవాలో వివరించారు.

మోపిదేవిలో 'పల్లెకు పోదాం'

ప్రజాశక్తి-మోపిదేవి: ముఖ్యమంత్రి జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు హర్షనీయమని దివి మార్కెట్ యార్డ్ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు కొనియాడారు. మోపిదేవి - 2 గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ నందిగం మేరీరాణీ అధ్యక్షతన శుక్రవారం సాయంత్రం పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి కొల్లిపర రామకోటేశ్వరరావు పర్యవేక్షణలో నిర్వహించిన కార్యక్రమంలో తొలుత సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాలతో కూడిన బోర్డులను మేరీ రాణీ ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో వెల్ఫేర్ అసిస్టెంట్ సీతారామరాజు వివిధ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారి వివరాలు, నగదు లతో పాటు అభివద్ధి కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి కొడాలి రాజ్ కుమార్, పిఎసిఎస్ చైర్ పర్సన్ రావి రాంప్రసాద్, వైసిపి మండల కన్వీనర్ గరికిపాటి వెంకటేశ్వరరావు (బుల్లి), గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ కోసూరు శివనాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

తహశీల్దార్కు రైతు సంఘం వినతి

ప్రజాశక్తి-బంటుమిల్లి: ధాన్యం రవాణాకు ఉపయోగించే వాహనాలకు జిపిఎస్ ఖర్చు ప్రభుత్వమే భరించాలని తహశీల్దార్ మొరల సత్యనారాయణకు రైతు సంఘం నాయకులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ ఏడాది బంటుమిల్లి మెయిన్ కాలవకు రబీ పంటకు సాగునీటిపై వెంటనే ప్రకటించాలని కోరారు.



90 శాతం సబ్సిడీపై మినుములు, పెసలు ప్రభుత్వం సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతు సంఘం కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరావు, మలిశెట్టి శివరాం ప్రసాదు, లంకదాసుల అజయ్ ఘోష్, జి వెంకటేశ్వరావు, జి వెంకటనారాయణ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-భవానీపురం: స్థానిక 45వ డివిజన్ సమగ్రాభివృద్దే లక్ష్యంగా కషి చేస్తున్నట్లు 45వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య చెప్పారు. శుక్రవారం వంగవీటి రంగా జంక్షన్ సమీపంలో ఉన్న ఎస్-ఎస్వి వైభవ్ అపార్ట్మెంట్ పక్క రోడ్డును ఐదు లక్షల రూపాయలతో సీసీ



రోడ్డుగా నిర్మించేందుకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్లో అవసరమైన ప్రాంతాల్లో రోడ్లు, కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దుర్బెసుల హుస్సేన్, ముత్తా వాసు, బి .కోటేశ్వరరావు, ముత్యాల రాంబాబు, బోర మల్లేశ్వర రెడ్డి, నల్లం వాసు, డి.రాము, ఏ ఈ రవీంద్ర పాల్గొన్నారు

అమెజాన్ ధంతేరాస్ ఆఫర్లు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: దంథేరాస్, దీపావళి సందర్భంగా అమెజాన్ గ్రేట్ ఇండియాఫెస్టివల్ సేల్ను ప్రారంభించినట్లు అమెజాన్ రీజనల్ ఇన్ఛార్జి ఎస్.కె.రావు ఒక ప్రకటనలో తెలిపారు. అత్యంత ఉత్సాహభరితంగా ఫ్యాషన్తో జరుపుకునే పండుగల్లో దీపావళి ఒకటని ఈదీపావళి వినియోగదారులకు సంతోషాన్ని అందించాలనే ఉద్దేశంతో ప్రత్యేక ఆఫర్లను అందిస్తున్నామని తెలిపారు. ఈఫెస్టివల్ ఆఫర్లలో నిత్యావసర వినియోగ వస్తువులుతో పాటు దుస్తులు, ఇరత వాటిని కూడా ఎంపికచేసుకోవచ్చని తెలిపారు. గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ ఫైనల్ డేస్తో ఈఆఫర్లను అందిస్తున్నామని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నందిగామను కరువు మండలంగా ప్రకటించాలి

ప్రజాశక్తి - నందిగామ : నందిగామను కరువు మండలంగా ప్రకటించాలని టిడిపి నాయకులు శుక్రవారం నందిగామలో నిరసన ప్రదర్శన చేశారు. నందిగామ మండల పరిషత్ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి హాజరైన ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ కు నందిగామ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి నందిగామ మండల అధ్యక్షుడు వీరంకి వీరాస్వామిన్ మాట్లాడుతూ నందిగామ మండలం వర్షాభావ ప్రతికూల పరిస్థితుల వల్ల రైతులు లక్షల రూపాయలలో పెట్టుబడులు పెట్టిన తరువాత పంటలు ఎండిపోయి నష్టపోయారని ఆవేదన వ్యక్తంచేశారు. నందిగామ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోట నాగమల్లేశ్వరరావు(బుజ్జి), నందిగామ మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు ఉమ్మినేని విక్రమా, విజయ డైరీ డైరెక్టర్ నెలకుదుటి నాగేశ్వరరావు ఉన్నం అప్పారావు తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.

పటిష్టంగా అమలు చేస్తున్నాం : జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ ..

జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు చేస్తున్నామని జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ చెప్పారు. ప్రభుత్వ అధికారుల పనితీరు బాగుంటేనే పాలన కూడా సంతృప్త స్థాయిలో సాగుతుందనే ప్రభుత్వ నమ్మకాన్ని నిలబెడతామన్నారు. సమస్యలను మరింత సమర్ధవంతంగా పరిష్కరిస్తూ అన్ని వర్గాల ప్రజలు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకునేలా చూస్తామన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలు, మండల, డివిజన్, జిల్లా స్థాయి వరకు కార్యక్రమం వంద శాతం విజయవంతం అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో సాయిబాబు, మున్సిపల్ కమిషనర్ ఎస్ జయరామ్, ఏపీ ఆగ్రో డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మంగునూరి కొండారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, తహశీల్దారు నరసింహారావు, జడ్పిటిసి గాదెల బాబు, వైస్ ఎంపీపీలు హనుమంతరావు, పిచ్చయ్య, సర్పంచులు, ఎంపిటిసీలు, పలు శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న టిడిపి నాయకులు


వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

నిధుల స్వాహాపై కలెక్టర్‌కు ఫిర్యాదు

ప్రజాశక్తి - కంచికచర్ల : ఆజాదిక అమృత మహోత్సవ కార్యక్రమం సందర్భంగా కంచికచర్ల మండల పరిషత్తు అధికారి నిధులు స్వాహా చేసినట్లు పేరకలపాడు గ్రామ సర్పంచ్ మన్నం సాత్విక శుక్రవారం జిల్లా కలెక్టర్ ఢిల్లీరావుకు ఫిర్యాదు చేశారు. కంచికచర్ల మండలం పేరకలపాడు గ్రామంలో 2022వ సంవత్సరంలో ఆజాదిక అమృత మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా పేరకలపాడు గ్రామ సర్పంచ్ మన్నే సాత్విక సొంత నిధులు వెచ్చించి ఖర్చు చేసిన సొమ్ములకు అదనంగా బిల్లులు పెట్టి రూ.1.64లక్షలు నిధులను మండల పరిషత్ సాధారణ నిధులనుంచి డ్రా చేసినట్లు అభి వృద్ధి అధికారి కె.శిల్పా పై ఫిర్యాదు చేశారు.

35 ఏళ్లపాటు ప్రజాసేవలో గుర్రం నారాయణరావు



ప్రజాశక్తి - గంపలగూడెం : 35 సంవత్సరాలు గుర్రం నారాయణరావు నిరంతర ప్రజా సేవలో కొనసాగారని పలువురు పేర్కొన్నారు. మండలంలోని పెద్ద కొమెర గ్రామ తొలి సర్పంచ్‌గా, గుర్రం నారాయణరావు గెలిచినట్లు ఆ గ్రామ నాయకులు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఆయన గురించి మాట్లాడుతూ నారాయణరావు వరసగా ఐదుసార్లు సర్పంచ్‌గా గెలిచి, ప్రజలకు సేవ చేసినట్లు తెలిపారు. గ్రామంలో ప్రాథమిక సహకార కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులుగా కొనసాగినట్లు తెలిపారు. వ్యవసాయ మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షులుగా రైతులకు సేవలందించారు. అప్పటి ఉమ్మడి కృష్ణా జిల్లా ప్లానింగ్ బోర్డు డైరెక్టర్‌గా, నారాయణరావు విధులు నిర్వర్తించారు. గ్రామ సర్పంచ్ కాలంలో 150 మందికి మిగులు భూమిని ఎకరం చొప్పున పంపిణీ చేయించినట్లు గుర్తు చేశారు. గుర్రం నారాయణరావు లేని లోటు తీర్చలేనిదని నాయకులు వివరించారు.

సమస్యల పరిష్కారానికే 'జగనన్నకు చెబుదాం' అమలు

ప్రజాశక్తి - నందిగామ : ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే జగనన్నకు చెబుదాం అమలు చేయాలని ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్, ఎంఎల్‌సి మొండితోక అరుణ్ కుమార్, ఎంఎల్‌ఎ మొండితోక జగన్‌మోహన్ రావు పేర్కొన్నారు. నందిగామ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్‌రావు, జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ పాల్గొని ప్రజల వినతులను స్వీకరించారు. అనంతరం కార్యక్రమానికి శాసనమండలి సభ్యులు మొండితోక అరుణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

జాబ్‌మేళాకు విశేష స్పందన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: స్థానిక జెఆర్‌సి విశ్వ భారతి డిగ్రీ కాలేజీలో జరిగిన అంతర్జాతీయ పేరెన్నిక గల దివిస్ లేబొరేటరీస్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం జాబు మేళా నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి రసాయన శాస్త్రంలో నైపుణ్యం గల విద్యార్థులు హాజరయ్యారు. జగ్గయ్యపేట లాంటి మారుమూల పట్టణాలలో ఇంటర్వ్యూలు నిర్వహించడం నైపుణ్యం గల నిరుద్యోగులకు చాలా ఉపయోగమని కళాశాల ప్రిన్సిపాల్ కె.ఎస్.రమేష్, వైస్ ప్రిన్సిపాల్ జె. తిరుపతి రావు తెలిపారు. కళాశాలలో డిగ్రీ ఫైనల్ ఇయర్‌విద్యార్థులకు ఇంట ర్వ్యూలు ఉంటాయని ఇంటర్వ్యూలకు హాజరైన వారికి 15 రోజులలో జాబ్ ఆఫర్ లెటర్‌ను తమ సంస్థ ద్వారా పంపుతామని, డిగ్రీ పూర్వ గానే ఇంటర్వ్యూలు నిర్వహించి ప్రతిభ ఉన్న వారికి వెంటనే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని కంపెనీ సీనియర్ హరికృష్ణ తెలిపారు.

పెండింగ్ క్లెయిమ్‌లు చెల్లించాలి

ప్రజాశక్తి - నందిగామ : గత నాలుగున్నర సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న భవన నిర్మాణ కార్మికుల పెండింగ్ క్లైములు తక్షణమే చెల్లించాలని నందిగామ మండల భవన నిర్మాణ కార్మికుల సంఘం గౌరవ అధ్యక్షులు షేక్ పితాన్ మేస్త్రి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం నందిగామ గాంధీ సెంటర్లో విలేకరులతో మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు నుండి రావాల్సిన క్లైములు ఇంతవరకు ప్రభుత్వం చెల్లించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. భవన నిర్మాణ కార్మికుడు ప్రమాదవశాత్తు చనిపోతే తక్షణమే రూ.పది లక్షలు నష్టపరిహారం అందించాలని, ప్రమాదంలో గాయపడిన కార్మికులకు ఐదు లక్షల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు సురా సత్యనారాయణ, మల్లంపూడి బాలాజీ తెలిపారు.

భవానీపురం నూతన సిఐగా వి.కృష్ణ



ప్రజాశక్తి - భవానీపురం : భవానీపురం పోలీస్ స్టేషన్ నూతన సీఐగా వి. కృష్ణ నియమితులయ్యారు. ఈ సందర్భంగా సిఐ కృష్ణ శుక్రవారం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ (సిఐ)గా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. గోదావరి జిల్లా కాకినాడలో ఎస్.బి. సిఐగా పనిచేసిన తాను విజయవాడ భవానీపురం పోలీస్‌స్టేషన్‌కు సిఐగా తనకు నగర పోలీస్ కమిషనర్ క్రాంతి రాణా టాటా బాధ్యతలు అప్పగించినట్లు కృష్ణ తెలిపారు. గతంలో కాకినాడలో సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించి, అనంతరం దసరా పండుగ ముందు విజయవాడ నగరంలో స్పెషల్ బ్రాంచ్‌లో తనదైనశైలిలో విధులు నిర్వహించినట్లు తెలిపారు. ప్రస్తుతం భవానీపురం పోలీస్ స్టేషన్ సీఐగా నగర సీపీ బాధ్యతలు అప్పగించినట్లు వివరించారు. ఇప్పటివరకు భవానీపురం సిఐగా పనిచేసిన అబ్దుల్ సలాం వన్ ట్రాఫిక్ సిఐగా బదిలీ చేశారు.



రెండు కార్లు ఢీకొని ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - గంపలగూడెం : చల్లగుండ్ల వారిపాలెం వద్ద ఎదురెదురుగా వస్తున్న రెండు కార్లు ఢీకొనడంతో పలువురికి గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. శుక్రవారం సాయంత్రం మధిర నుండి గంపలగూడెం గ్రామానికి చెందిన కుందా కోటి బాబుకు చెందిన కారు, అదే గ్రామానికి చెందిన కొల్లా మురళి కృష్ణకు చెందిన కార్లు ఎదురెదురుగా వచ్చి గుద్దుకున్నాయి. ఈ ప్రమాదంలో ఒక మహిళకు కాలు విరగ్గా, మరొకరికి తీవ్ర గాయమైనట్లు తెలిసింది. చికిత్స నిమిత్తం విజయవాడ ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో రెండు కార్లు నుజ్జునుజ్జయ్యాయి.

ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు


ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి- నందిగామ : లో వోల్టేజ్ సమస్య పరిష్కారానికి రూ.15.75 లక్షల వ్యయంతో ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తు న్నట్లు నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్ మోహన్ రావు పేర్కొ న్నారు. నందిగామ పట్టణంలోని 6వ వార్డులో రూ.15.75 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మను శుక్రవారం శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్‌రావు స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సహకారంతో నందిగామను నవ నందిగామగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. విద్యుత్‌లో వోల్టేజ్ సమస్య ఉందని ప్రజలు తమ దృష్టికి తెచ్చిన వెంటనే నూతనంగా ట్రాన్స్ ఫారమ్ ఏర్పాటు చేశామన్నారు. రానున్న రోజుల్లో నందిగామ పట్టణంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామని, గత తెలుగుదేశ ప్రభుత్వంలో జరగని అభివృద్ధిని మా హయాంలో చేసి చూపిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ ట్రాన్స్ కో డి ఇ శ్రీనివాసరావు, నందిగామ ఎ ఎం సి చైర్మన్ మస్తాన్, కౌన్సిలర్ యాకూబ్ అలీ, పాల్గొన్నారు.

బాధితురాలికి రూ.2 లక్షల చెక్కు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండలం లోని మద్దుల పర్వ గ్రామానికి చెందిన మరీదు వెంకటనరసమ్మ మరణించగా యూనియన్ బ్యాంక్ నుండి "పిఎంజెజెబివై " పథకం ద్వారా మంజురైన రూ.2 లక్షల చెక్కును ఆమె భర్త మరీదు పెద్ద వెంకటేశ్వరరావుకు వైసిపి సీనియర్ నాయకులు రెడ్డిగూడెం మండలం జడ్పిటిసి సభ్యులు పాలంకి విజయభాస్కర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.

గుండెపోటుతో విఆర్‌ఒ మృతి



ప్రజాశక్తి - వత్సవాయి : లింగాల విఆర్‌ఒ గుండెపోటుతో శుక్రవారం తెల్లవారు జామున మృతి చెందారు. ఆ గ్రామానికి చెందిన ఇనపనూరి మల్లయ్య రోజువారీగా విధులు ముగించుకొని తిరిగి గురువారం సాయంత్రం ఇంటికి వెళ్లారు. శుక్రవారం మధ్య రాత్రి సమయంలో గుండె పోటుతో మృతి చెందారు. తహశీల్దార్ వైకుంఠరావు, డిప్యూటీ తహశీల్దార్ మాడుగుల రవి, ఐఆర్‌ఐ, విఆర్‌ఒలు మృతదేహానికి నివాళులర్పించారు. మృతునికి భార్య ఇద్దరు కుమారులున్నారు.

15న ప్రజారక్షణ భేరిని జయప్రదం చేయాలి

పెనుగంచిప్రోలు : కేంద్రరాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ నెల 15న విజయవాడలో జరిగే సిపిఎం ప్రజారక్షణ భేరి యాత్రను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఈశ్వరమ్మ గుడి సెంటర్‌లో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ధారా నాగేశ్వరరావు నరసింహారావు, పాల్గొన్నారు. **ఎ.కొండూరు :** ఈ నెల 15వ తేదీన విజయవాడలో జరనున్న ప్రజా రక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయాయలని సిపిఎం నాయకులు, కార్యకర్తలు ఎ.కొండూరు మండలంలో విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరావు, నాయకులు పానెం ఆనందరావు, ఎస్. రామకృష్ణారెడ్డి, ఆళ్ళ అమ్మిరెడ్డి, పంబి వెంకటేశ్వరావు, ఎస్.యోహాను, తదితరులు పాల్గొన్నారు. **నందిగామ :** ప్రజా రక్షణ భేరి నవంబర్ 15 సభను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం భవన నిర్మాణ కార్మికులకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నందిగామ కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నందిగామ కమిటీ సభ్యులు సయ్యద్ ఖాసిం, పాల్గొన్నారు. నందిగామ 7, 8 వార్డుల్లో ప్రచారం సిపిఎం నాయకులు శుక్రవారం నిర్వహించారు. సిపిఎం నందిగామ కార్యదర్శి కె. గోపాల్, సిపిఎం నందిగామ కమిటీ సభ్యులు వి.రవిశేఖర్, కరి వెంకటేశ్వరరావు, చెరుకుమల్లి పిచ్చియ్య, హస్సన్, పి.రవి, బాలాస్వామి, ఇమ్మానుయేలు, సురేష్ పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** కొండపల్లి 1వ వార్డు డాక్టర్ మోహన్‌రావు నగర్‌లో ప్రజా రక్షణ భేరీ బహిరంగ సభ ప్రచార క్యాంపెయిన్‌లో భాగంగా శుక్రవారం సాయంత్రం ప్రతి ఇంటి వెళ్లి వ్యక్తిగతంగా కలిసి సింగ్‌నగర్ కామ్రేడ్ మాకినేని బసవ పున్నయ్య స్టేడియం విజయవాడకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం టౌన్ కమిటీ కార్యదర్శి ఎం.మహేష్, నాయకులు కొండలరావు, పిఎన్ఎం శ్రీను, తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** ప్రజా రక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కోట పిలుపునిచ్చారు. మండలంలోని గరికపాడు, షేర్ మహమ్మద్ పేట, అనుమంచిపల్లి గ్రామాల్లో శుక్రవారం సిపిఎం పార్టీ ప్రజా రక్షణ భేరి బహిరంగ సభ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దంతాల వెంకటేశ్వర్లు, రావెల శేషు, రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. **వన్‌టౌన్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 15వ తేదీన సిపిఎం ఆధ్వర్యంలో జరిగే ప్రజా రక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ ప్రజా రక్షణ భేరి బస్సు జాత భవానీపురం శివాలయం సెంటర్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి కళాకారులు పలు విప్లవ గేయాలను ఆలపించారు. అనంతరం నృత్య ప్రదర్శన ద్వారా రండి.. కదలి రండి అంటూ రూపకం ప్రదర్శించారు. ఇది పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఎం పశ్చిమ సిటీ నాయకులు ఎస్ సుబ్బారెడ్డి, పిచ్చిరెడ్డి వారికి స్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బస్సు జాత కళాకారులు అనిల్, ఇ. రాజు, నాగరాజు, పి. శ్రీనివాసులు, బాలు, బతుకన్న, చలపతి, వెంకటయ్య, శేషన్న, లక్ష్మీ నారా యణ, సరిత, అక్షయ, హసీన, పున్నన్న పాల్గొని ప్రద ర్శన లిచ్చారు.


భవానీపురం శివాలయం సెంటర్‌లో




పెనుగంచిప్రోలులో...


ఎ.కొండూరులో...


నందిగామలో...


జగ్గయ్యపేటలో...


ఇబ్రహీంపట్నంలో...

ఉత్సాహంగా ముగిసిన ప్రజారక్షణ భేరి యాత్ర

- చల్లపల్లి జమిందారీ వ్యతిరేక పోరాట వీరులకు ఘన నివాళి
- బైక్ ర్యాలీలతో పలు చోట్ల ఘన స్వాగతం



తాడిగడపలో మాట్లాడుతున్న వై.నరసింహారావు



చల్లపల్లిలో మాట్లాడుతున్న ఆర్. రఘు



మంటాడలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న నాయులు



కామయ్యతోపు వద్ద స్వాగతం పలుకుతున్న డివి కృష్ణ



చల్లపల్లిలో పతాక ఆవిష్కరణ చేస్తున్న నాయకులు



విజయవాడలో కళాకారులకు సన్మానం



డప్పు వాయిద్యాలు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి, విజయవాడ, చల్లపల్లి, ఉయ్యూరు

శ్రీకాకుళం జిల్లా మందసలో ఈనెల 2వ తేదీన ప్రారంభమైన సిపిఎం ప్రజారక్షణ భేరి యాత్ర ఉత్సాహంగా ముగిసింది. పలు చోట్ల యాత్ర బృందానికి పార్టీ, ప్రజాసంఘాల శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. శుక్రవారం ఉదయం దివితాలూకా ప్రాంతంలో జరిగిన జమిందారీ వ్యతిరేక భూ పోరాటంలో ప్రాణాలర్పించిన చల్లపల్లిలోని 42 మంది అమర వీరుల స్తూపం వద్ద నివాళులర్పించిన అనంతరం యాత్ర ప్రారంభమైంది. ఈసందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కె.ధనలక్ష్మి, ఎ.వి.నాగేశ్వరరావు చల్లపల్లి అమరవీరుల స్తూపానికి పూలమాలలు వేశారు. పార్టీ నేతలు, కార్యకర్తలు పేరు పేరునా అమర వీరులకు జోహార్లర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈసందర్భంగా అమర స్థూపం వద్ద చల్లపల్లి నారాయణరావు, చలసాని జగన్నాధరావు, గుంటూరు బాపనయ్య సహచరులు, సిపిఎం సీనియర్ నాయకులు దాసి కోటేశ్వరరావు సిపిఎం పతాకాన్ని ఆవిష్కరించారు. జమిం దారీ వ్యతిరేక భూ పోరాటంలో పాల్గొన్న కోటేశ్వరరావును సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాధం, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.వి.నాగేశ్వరరావు సన్మానించారు. అమర స్తూపం వద్ద నుంచి యాత్ర బృందానికి స్వాగతం పలుకుతూ పడమట వీధి, బస్టాండ్ సెంటర్, పొట్టి శ్రీరాములు వీధి, మెయిన్ సెంటర్ మీదుగా ఎటిఎం సెంటర్ వరకు రెండు కిలోమీటర్ల మేర మోటారు బైక్ ర్యాలీ నిర్వహించారు. పలు సెంటర్లలో బస్సు యాత్ర బృందంపై పూల వర్షం కురిపించారు. డప్పు కళాకారులు నృత్య ప్రదర్శనలు చేశారు. తొలుత మచిలీపట్నం నుంచి చల్లపల్లి చేరుకున్న యాత్ర బృందానికి బైపాస్ రోడ్డు కాసానగర్ వద్ద పార్టీ చల్లపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఎటిఎం సెంటర్‌లో సభ అనంతరం బస్సు యాత్ర బృందం పామర్రు చేరుకుంది. పామర్రు సెంటర్‌లో యాత్ర బృందానికి స్వాగతం లభించింది. అక్కడ సభ నిర్వహించారు. ఆశాలు, కార్మికులు తదితరులు వినతిపత్రాలు సమర్పించారు. అనంతరం యాత్ర మంటాడ చేరుకుంది. ఘన స్వాగతం పలికి నాయకులపై పూల వర్షం కురిపించారు. మంటాడ నుంచి ఉయ్యూరు సెంటర్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కంకిపాడు టోల్ ప్లాజా కార్మికులు పూలమాలలు వేసి యాత్ర బృందానికి స్వాగతం పలికారు. వైఎస్సార్ తాడిగడపలో సభ అనంతరం ఎన్‌టిఆర్ జిల్లాలో ప్రవేశించేంత వరకు యాత్ర బృందంతోపాటు బైక్ ర్యాలీ కొనసాగింది. కామయ్యతోపు వద్ద యాత్ర ఎన్‌టిఆర్ జిల్లాలోకి ప్రవేశించింది. అక్కడ సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ, కార్యదర్శివర్గ సభ్యులు ఎన్‌సిహెచ్‌శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు పి.కృష్ణ, నాయకులు టి.చంద్రశేఖర్, కోటి, గురుమూర్తి తదితరులు స్వాగతం పలికారు. అక్కడి నుండి యాత్రను ముగింపు సభ జరిగే విజయవాడ రాణిగారితోట వరకూ బైక్ ర్యాలీతో తోడ్కొనివచ్చారు. చివరిగా బస్సుయాత్రలో భాగస్వాములైన ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి ఎస్.అనిల్ బృందానికి పార్టీ నాయకులు సత్కరించారు.

వినతిపత్రాల సమర్పణ

చల్లపల్లి, పామర్రు, ఉయ్యూరు, కంకిపాడు, తాడిగడప, విజయవాడల్లో యాత్ర బృందానికి పలువురు వినతిపత్రాలు సమర్పించారు. ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, ఏపి ఆశ వర్కర్స్ యూనియన్, ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్, కష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యాన పలు సమస్యలతో కూడిన వినతి పత్రాలను సమర్పించారు.



మాట్లాడుతున్న మధు



నారాయణరావు



త్రిమూర్తులు



శివనాగేంద్రం



రాజేష్



విజయవాడలో బైక్ ర్యాలీ



ఉయ్యూరులో మాట్లాడుతున్న హరిబాబు



పామర్రులో వినతిపత్రం అందిస్తున్న ఆశలు



తాడిగడపలో మాట్లాడుతున్న ధనలక్ష్మి



టోల్ గేట్ వద్ద యాత్రకు స్వాగతం పలుకుతున్న నాయకులు



పామర్రులో మాట్లాడుతున్న కొడాలి శ్రీనివాసరావు

అమరుల స్ఫూర్తితో పేదలపక్షాన పోరాటం

- ప్రజా రక్షణ భేరి బస్సుయాత్ర సభలో సిపిఎం నేత నాగేశ్వరరావు
- కృష్ణాజిల్లాలో రెండో రోజూ సాగిన యాత్ర
- ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడలో ముగింపు

ప్రజాశక్తి - కష్ణాప్రతినిధి, చల్లపల్లి, ఉయ్యూరు, కంకిపాడు

రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపికి వ్యతిరేకంగా అమరవీరుల స్ఫూర్తితో పోరాడాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.వి.నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. విభజన హామీలు అమలు చేయకుండా పెత్తనం చేస్తున్న ఆ పార్టీకి వంతపాడడాన్ని వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు మానుకోవాలని హితవు పలికారు. ఈనెల 2న శ్రీకాకుళం జిల్లా మందసలో ప్రారంభమైన అసమానతలు లేని అభివద్ధి కోసం చేపట్టిన సిపిఎం ప్రజారక్షణ భేరి బస్సు యాత్ర కృష్ణాజిల్లాలో రెండో రోజు శుక్రవారం కొనసాగి ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడలో ముగిసింది. ఈ సందర్భంగా చల్లపల్లి, పామర్రు, ఉయ్యూరు, కంకిపాడు, తాడిగడపల్లో సభలు నిర్వహించారు. చల్లపల్లిలో పార్టీ మండల కార్యదర్శి వై.మధు అధ్యక్షతన జరిగిన సభలో నాగేశ్వరరావు మాట్లాడుతూ కార్పొరేట్ల ప్రయోజనాల కోసం కార్మికులు, రైతుల ప్రయోజనాలను బిజెపి ఫణంగా పెట్టిందన్నారు. కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి నాలుగు సివిల్ కోడ్‌లను తీసుకు వచ్చిందన్నారు. ప్రజలపై పన్నుల భారాలు పెంచిందన్నారు. ధరలు ఆకాశాన్నంటుతున్నా నియంత్రణకు చర్యలు తీసుకోలేదన్నారు. స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్తలు సుదీర్ఘకాలంగా సేవా భావంతో గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నారని, ప్రభుత్వం మాత్రం చెత్త సేకరణ పేరుతో ప్రజలపై పన్నుల భారం మోపుతోందన్నారు.

మహిళలకు పాలకులు ఏం చేశారో చెప్పాలి
సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కె.ధనలక్ష్మి



మాట్లాడుతున్న సిపిఎం నాయకులు నాగేశ్వరరావు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల కోసం ఏమి చేశాయో చెప్పాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కె.ధనలక్ష్మి డిమాండ్ చేశారు. పెనమలూరు మండలం వైఎస్సార్ తాడి గడప సెంటర్‌లో సిపిఎం మండల కార్యదర్శి యు.త్రిమూర్తులు అధ్యక్షతన జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్‌కు నిధుల్లో కోత పెడితే, స్కీం వర్కర్లకు కనీస వేతనాలు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వానికి చేతులు రావడం లేదని విమర్శించారు. గత ఎన్నికలకు ముందు "నేను విన్నాను...నేను ఉన్నాను మాట తిప్పను, మడం తిప్పను, సిపిఎస్ రద్దు చేస్తాను" అని చెప్పిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను అటకెక్కించారన్నారు.

బిజెపి విధానాలతో పెరిగిపోతున్న రైతుల ఆత్మహత్యలు
రాష్ట్ర నాయకులు ఎం.హరిబాబు

పార్టీ మండల కార్యదర్శి బి.రాజేష్ అధ్యక్షతన ఉయ్యూరు సెంటర్‌లో జారిగిన సభలో సిపిఎం రాష్ట్ర నాయకులు ఎం.హరిబాబు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని, స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం ఉత్పత్తి ఖర్చులకు 50 శాతం కలిపి మద్దతు ధర నిర్ణయిస్తానని హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. అయితే ఆ విధంగా చేయకపోవడంతో దేశంలో నాలుగు లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. వీరిలో 90 శాతం మంది కౌలు రైతులే ఉన్నారని పేర్కొన్నారు. మోడీ విధానాలు రైతాంగం వ్యవసాయం చేయడానికి, బతకడానికి ఉపయోగపడక పోగా రైతుల ప్రాణాలు తీస్తున్నాయన్నారు. రాష్ట్రంలో గత టిడిపి ప్రభుత్వం రైతాంగానికి ఏమీ చేయలేదని, తాను అధికారంలోకి వస్తే రైతులను కాపాడతానని చెప్పిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కౌలు రైతులకు గతంలో ఇచ్చినన్ని గుర్తింపు కార్డులు, బ్యాంకు రుణాలు కూడా ఇవ్వలేదన్నారు.

ప్రజల సమస్యలు పట్టడంలేదు
సిపిఎం రాష్ట్ర నాయకులు కొల్లాటి శ్రీనివాసరావు

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం నారాయణ అధ్యక్షతన పామర్రు సెంటర్‌లో జరిగిన సభలో పార్టీ రాష్ట్ర నాయకులు కొల్లాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వత్తాసు పలుకుతున్న వైసిపి, టిడిపి, జనసేనలు రాష్ట్రంలో కుర్చీల ఆట ఆడుతున్నాయన్నారు. ఈ పార్టీలకు పదవులపై ధ్యాసే తప్ప రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు పట్టడం లేదన్నారు. మోడీ ప్రభుత్వం సామాన్యులపై పన్ను భారాలు వేస్తూ, విభజన హామీలు అమలు చేయకపోయినా, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రయివేటీకరించేందుకు పూనుకున్నా ప్రశ్నించడం లేదన్నారు.

పాలకుల విధానాలతో మూతపడిన షుగర్ ఫ్యాక్టరీలు
సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘు

చల్లపల్లిలో జరిగిన సభలో సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘు మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి సమస్య తీవ్రమైందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతో చల్లపల్లి, హనుమన్ జంక్షన్ షుగరు ఫ్యాక్టరీలు మూతపడ్డాయన్నారు. కొత్త పరిశ్రమలు ఏర్పాటు కావడం లేదన్నారు. ఆక్వా, పంటల సాగులో యాంత్రీకరణ పెరగడంతో ఉపాధి లేక వ్యవసాయ కార్మికులు వలస పోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. భూ సమస్యను పరిష్కరిస్తామని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం దివి తాలూకాలో 20 వేల ఎకరాల చుక్కల భూముల సమస్యను పరిష్కరించలేదన్నారు. భూ పంపిణీ జరిగి జిల్లా పారిశ్రామికంగా అభివద్ధి చెందితేనే యువకులు, వ్యవసాయ కార్మికులకు ఉపాధి దొరుకుతుందన్నారు.

మహిళలకు రక్షణ కరువు
జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వి.జ్యోతి

పామర్రులో జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వి.జ్యోతి మాట్లాడుతూ మోడీ పాలనలో దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. మోపిదేవి మండలం కె.కొత్తపాలెంలో గిరిజన మహిళలపై నిందలు మోపి దాడి చేసిన పెత్తందారులు బయటే తిరుగుతున్నారన్నారు. పామర్రు మండలం నిమ్మలూరులో బాలికపై అత్యాచారం ఘటనలు చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఈ సభల్లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.శివనాగేంద్రం, మాదల వెంకటేశ్వరరావు, పామర్రు మండల కన్వీనర్ వి.గంగాధర్, ప్రజా సంఘాల నాయకులు బాధ్యులు బి.కీర్తి, అన్నే సుబ్బారావు పాల్గొన్నారు. సిపిఎం ప్రజా రక్షణభేరి బస్సు యాత్రకు కంకిపాడులో సిపిఎం, సిఐటియు శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జిల్లా కమిటీ సభ్యులు పంచకర్ల రంగారావు, మండల కార్యదర్శి తాడంకి నరేష్, మండల కమిటీ సభ్యులు చిక్కవరపు శ్రీహరి, మంచాల చంటిబాబు, నాయకులు చిక్కవరపు రెడ్డయ్య, వి.వెంకటేశ్వరరావు, సిఐటియు నాయకులు పవన్ కుమార్, ఫణి కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వి. జ్యోతి



బహిరంగ సభలో హాకర్లు పాల్గొనండి

సిపిఎం నాయకులు దోనేపూడి కాశీనాథ్

ప్రజాశక్తి - విజయవాడ : కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడే సిపిఎం నిర్వహిస్తున్న ప్రజా రక్షణ భేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం నవరంగ్ టాకీస్ వద్ద గల శ్రీ శ్రీ భవన్లో హాకర్ల విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ సింగ్‌నగర్ ఎంబి స్టేడియంలో జరిగే ఈ సభలో చిరు వ్యాపారులంతా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. చిరు వ్యాపారస్తులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, జగనన్న తోడు పథకం కింద ప్రభుత్వ బ్యాంకుల ద్వారా రుణాలు ఇవ్వాలని, వంటగ్యాస్ ధరలు తగ్గించాలని, కరెంటు చార్జీలు తగ్గించాలని తదితర సమస్యల పరిష్కారం కోసం ఈ సభ జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కమిటీ సభ్యులు కె.దుర్గారావు, హాకర్స్ యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు బెవర వెంకటేశ్వరరావు, సి.హెచ్ మురళి, యక్కలి కష్ణ, బాల బొమ్మ లక్షణ, కే హేమంత్, వి. సూరమ్మ, బి. గౌరీ, సి.హెచ్ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

నేడు పాలస్తీనాపై దాడులను ఖండిస్తూ నిరసన

ప్రజాశక్తి - విజయవాడ : పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడులను ఖండిస్తూ శనివారం ఉదయం వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరుగుతుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ తెలిపారు. లెనిన్ సెంటర్లో జరిగే ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల రాష్ట్ర నేతలు పాల్గొంటారని తెలిపారు. ప్రజలు, వామపక్ష అభిమానులు, అభ్యుదయవాదులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

విద్యాధరపురం స్టేడియం స్థలంలో టపాసుల స్టాల్స్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విద్యాధరపురం లేబర్ కాలనీ స్టేడియం స్థలంలో దీపావళి పండుగను పురస్కరించుకుని వినియోగదారులకు అందుబాటులో ఉండేవిధంగా టపాసుల స్టాల్స్ (మందుగుండు సామానులు)ను ఏర్పాటు చేశారు. టపాసుల అమ్మకాలు శుక్రవారం నుండి ప్రారంభమయ్యాయి. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో విద్యాధరపురం స్టేడియం స్థలంలో సుమారు 41 టపాసుల స్టాల్స్ (రేకుల షెడ్లు) ఏర్పాటు చేశారు. దీంతో గొల్లపూడి, భవానీపురం, విద్యాధరపురం, చిట్టినగర్, వన్‌టౌన్ ప్రాంత వాసులకు టపాసులు కొనుగోలు చేసేందుకు మంచి ఏర్పాట్లు చేయటంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



మోడీ మరోసారి అధికారంలోకొస్తే దేశాన్ని అమ్మేస్తారు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి - భవానీపురం : కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలు, పేదలకు ద్రోహం చేస్తోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు విమర్శించారు. మోడీ రెండుసార్లు గెలిస్తే దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను, సహజ వనరులను సగం అమ్మేశారని, మూడోసారి గెలిస్తే పూర్తిగా అమ్మేస్తారని అన్నారు. ఈనెల 15న నగరంలో జరిగే ప్రజా రక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ భవానీపురం ఐరన్ యార్డ్‌లో నిర్వహించిన హమాలీ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అదానికి విమానాశ్రయాలు , నౌకాశ్రయాలు, విద్యుత్, కోల్ తదితర రంగాలను కట్టబెట్టారని విమర్శించారు. మతాల మధ్య, ప్రజల మధ్య విద్వేషాలు రగిలించారని, ఐక్యతను దెబ్బతీశారని, రాజ్యాంగానికి తూట్లు పొడిచారని అన్నారు. మరోసారి అధికారంలోకొస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారన్నారు. మోడీ మరోసారి అధికారంలోకి తీసుకురావాలని పవన్ కళ్యాణ్ కోరటం అర్థరహితమన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు తీరని అన్యాయం చేసిన మోడీకి బుద్ధి చెప్పాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటుండగా పవన్ ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నేతలు ఎం.సీతారాములు, ఈ.వి.నారాయణ, సుబ్బారెడ్డి, బ్రహ్మయ్య, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



ఇన్ఫర్మేషన్ పార్కు పనులు పూర్తి చేయాలి

నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి - విజయవాడ : సింగ్ నగర్ ఎక్సెల్ ప్లాంట్‌లోని ఇన్ఫర్మేషన్ పార్కును శుక్రవారం నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్లాంట్‌లో జరుగుతున్న ఆధునికీకరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఇన్ఫర్‌మేషన్ పార్కులో జరుగుతున్న ఆధునీకరణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) కె.వి సత్యవతి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ.ఎస్.ఎన్ ప్రసాద్, ఏ.డి.హెచ్ శ్రీనివాసు, పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి - విజయవాడ : స్వరాజ్య మైదానంలో ఎంతో అద్భుతంగా చేపట్టిన అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులను శుక్రవారం క్షేత్ర స్థాయిలో విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆంబేడ్కర్ స్మృతి వనం పనుల కోసం వందలాది మంది కార్మికులు భారీ యంత్రాలతో రాత్రింబవళ్లు పనులను కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రత్యేకంగా అంబేద్కర్ స్మృతి వనం ప్రాజెక్టుపై దష్టి సారించి పనులను సమీక్షిస్తూ అధికారులకు దిశానిర్దేశం చేస్తున్నారని తెలిపారు. దీంతో పనులు శరవే గంగా జరుగుతున్నాయన్నారు. స్వరాజ్య మైదానంలో ఎంతో అద్భుతంగా 125 అడుగుల ఎత్తైన అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయని, ఢిల్లీ నుంచి వచ్చిన స్మృతి నిర్మాణం డిజైన్ల ఆధారంగా ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనుల్లో వేగం పెంచారని తెలిపారు. సీలింగ్, ప్లాస్టింగ్ పనుల్లో జాప్యం లేకుండా చేస్తున్నారని పేర్కొన్నారున. పనుల నాణ్యతా ప్రమాణాలను క్వాలిటీ కంట్రోల్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారని తెలిపారు. గ్రానైట్ ఫుట్పాత్, ల్యాండ్ స్కేప్, కాంపౌండ్ నిర్మాణం తుది దశకు చేరుకుంటున్నాయన్నారను. పార్కింగ్ ఏరియా ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ఈ ప్రాంగణంలో అంద మైన రకరకాల పూలు, ఆకర్షణీయమైన మొక్కలతో గ్రీనరీ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

'ఆడుదాం ఆంధ్రా'కు ఏర్పాట్లు : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్రా క్రీడా సంబరాలకు సన్నాహక ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని క్రీడా పోటీలలో పాల్గొని ప్రతిభను ప్రదర్శించేలా యువతను ప్రోత్సహిస్తున్నామని అధికారులు సమన్వయంతో ఆడుదాం ఆంధ్రాను విజయవంతం చేసేలా చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎస్ . ఢిల్లీరావు ముఖ్యమంత్రి అదనపు కార్యదర్శి రేవు ముత్యాలరాజు, క్రీడలు, యువజన సర్వీసుల ప్రిన్సిపల్ సెక్రటరీ పీఎస్ ప్రద్యుమ్న, శాప్ ఎండీ హెచ్ఎం ధ్యానచంద్ర కు వివరించారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమ నిర్వహణ చేపట్టిన ఏర్పాట్లపై శుక్రవారం ముఖ్యమంత్రి అదనపు కార్యదర్శి రేవు ముత్యాలరాజు, క్రీడలు, యువజన సర్వీసుల ప్రిన్సిపల్ సెక్రటరీ పీఎస్ ప్రద్యుమ్న, శాప్ ఎండీ హెచ్ఎం ధ్యానచంద్ కలిసి రాష్ట్రంలోని జిల్లా కలెక్టరేట్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంనుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ యువత క్రీడలను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకొని ఆరోగ్యకర జీవన విధానాన్ని అనుసరించేలా ప్రోత్సహించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేసిన ఆడుదాం.. ఆంధ్రా కార్యక్రమ విజయవంతానికి అన్ని ఏర్పాట్లు చేపట్టామన్నారు. డిసెంబర్ 15 నుంచి జనవరి 25 వరకు నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్రా క్రీడా సంబరాలలో యువ క్రీడా కారులు పాల్గొని వారి క్రీడా ప్రతిభను ప్రదర్శించేలా కషి చేస్తున్నామన్నారు. మారథాన్, స్థానిక ప్రధాన్యమున్న సంప్రదాయ క్రీడల్లో పోటీలు నిర్వహించేలా చర్యలు తీసుకున్నామన్నారు. 15 ఏళ్ల దాటిన ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొనేలా చూడాలన్నారు.

మొదటిపేజీ తరువాయి



డేవిడ్ ఆశయ సాధనకు కృషి

మునిసిపల్ కార్మికుల వద్దకు చేరుకొని వారి సమస్యలను తెలుసుకుంటూ, మధ్యాహ్నం వరకు వారితోనే కలిసి తిరుగుతూ, మరలా సాయంత్రం నాలుగు గంటలకు నగరపాలక సంస్థ అధికారులతో కార్మికుల సమస్యలపై మాట్లాడి, పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు. మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ నిరాడంబరుడు, కార్మిక నేత డేవిడ్ మృతి మునిసిపల్ రంగానికి, ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటన్నారు. ఎవరు ఏ పని చెప్పినా తనదిగా భావించి అది పూర్తయ్యేంత వరకు విశ్రమించే వారు కాదన్నారు. అనారోగ్యంగా ఉన్నప్పటికీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ మునిసిపల్ రంగంలో కార్మికుల సమస్యలపై నిరంతరం పని చేస్తూ ఎంతో ఆదర్శవంతంగా ఉండే వారన్నారు. కార్మికోద్యమంలో, పార్టీలో తాను పని చేయడంతో పాటు తన కుటుంబ సభ్యులను, బంధువులను సైతం పార్టీ పట్ల అభిమానం ఉండే విధంగా తీర్చిదిద్దారన్నారు. ఈ కార్యక్రమంలో టి.ప్రవీణ్, జ్యోతిబస్ తదితరులు పాల్గొన్నారు.

సింగ్‌నగర్‌లో అంత్యక్రియలు పూర్తి

సిపిఎం, సిఐటియు నేతల నివాళి

అంతిమయాత్ర డేవిడ్ స్వగృహం నుంచి లూనా సెంటర్, వాంబేకాలనీ, గంగానమ్మగుడి సెంటర్, కృష్ణాహోటల్ సెంటర్, ఎక్సెల్‌ప్లాంట్, వాంబేకాలనీ, శ్మశానవాటిక వరకు సాగింది. తమ ప్రియతమ నాయకుడిని కడసారి చూసేందుకు నగర వ్యాప్తంగా ఉన్న వందలాది మంది కార్మికులు డేవిడ్ స్వగృహానికి తరలివచ్చారు. శానిటరీ ఇనిస్పెక్టర్లు, శానిటరీ సూపర్‌వైజర్లు, ప్రజారోగ్య విభాగంలోని పలువురు అధికారులు డేవిడ్ మృతదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ గఫూర్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు, కె సుబ్బరావమ్మ, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.అజయ్‌కుమార్, మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు, సిఐటియు రాష్ట్ర నాయకులు ముజఫర్ అహ్మద్, నర్సింహారావు, సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ, కార్యదర్శివర్గ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, కె శ్రీదేవి, కోట కళ్యాణ్, బోయి సత్యబాబు, నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగం ముఖ్యఅధికారి (సిఎంఒహెచ్) డాక్టర్ పి రత్నావళి, ఉద్యానవన విభాగం ముఖ్యఅధికారి శ్రీనివాస్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, అధ్యక్షులు ఎ వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా నాయకులు ఎ కమల, సెంట్రల్ సిటీ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కె దుర్గారావు, ఎంవి సుధాకర్, ఎం సీతారాములు, టి ప్రవీణ్, సిపిఎం నాయకులు చింతల శ్రీను, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎన్ నాగేశ్వరరావు, మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ నగర అధ్యక్షులు ఎస్ జ్యోతిబాస్, పౌరసంక్షేమ సంఘం నాయకులు పున్నారావు తదితరులు డేవిడ్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

కుమారుడి మరణంతో ఆగిన తల్లి గుండె

గుర్తైన కుటుంబ సభ్యులు కంచికచర్ల పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అప్పటికే అనుమానంతో చీకట్లోనే మున్నేరు వద్దకు వెళ్లి పరిశీలించారు. కానీ ఆచూకీ లభించలేదు. ఒకవేళ చింతలపాడు గ్రామంలోనే ఉన్నాడేమోననే అనుమానంతో పోలీసులు, బంధువులు ఆరా తీశారు. శుక్రవారం ఉదయం మున్నేటి ఒడ్డున నాగరాజు ద్విచక్ర వాహనం కనిపించింది. కొద్దిదూరంలో నాగరాజు దిగిన మున్నేటి వద్ద నీటిలో శవమై తేలి ఉన్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు మతదేహాన్ని ఇంటికి తీసుకువచ్చారు. కుమారుడు మరణించాడని తెలుసుకున్న తల్లి కస్తూరి (65) రోదిస్తూ కుప్పకూలిపోయింది. బంధువులు ఆమెను ఆస్పత్రికి తరలించే సమయానికే మరణించింది. ఈ సంఘటనతో మున్నలూరు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. నాగరాజు మతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం నందిగామ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. కంచికచర్ల పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎయిర్‌పోర్ట్ కారిడార్ పనుల పరిశీలన

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం ఎయిర్‌పోర్ట్ నుండి రామవరప్పాడు వరకు జరుగుతున్న ఎయిర్‌పోర్ట్ కారిడార్ పనులను శుక్రవారం విజయవాడ మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పరిశీలించారు. పారిశుద్ధ నిర్వహణ పక్కాగా జరగాలని ఆదేశించారు. ఎయిర్‌పోర్ట్ కారిడార్ ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించారు. ప్రస్తుతం రామవరప్పాడు రింగు నుండి గన్నవరం వరకు జరుగుతున్న కారిడార్ పనులలో నూతన మోడల్ ఫ్లోరింగ్ టైల్స్ లను పరిశీలించి, టైల్స్ లను ఆకర్షణీయంగా కనిపించే విధంగా చేయాలని సంబంధిత అధికారులకు పలు ఆదేశాలు ఇచ్చారు. ఫుట్‌పాత్ పైన ఎటువంటి చెత్త లేకుండా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ పర్యటనలో కమిషనర్ తో పాటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.ఎన్ ప్రసాద్, అసిస్టెంట్ హెల్త్ ఆఫీసర్ సురేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

14న ఖోఖో జట్ల ఎంపిక

ప్రాజాశక్తి - గుడివాడ : ఈనెల 14వ తేదీన గన్నవరంలోని జిల్లా పరిషత్ గర్ల్స్ హైస్కూల్లో ఉమ్మడి కృష్ణాజిల్లాల అండర్ 14 బాలబాలికల ఖోఖో జట్ల ఎంపిక నిర్వహిస్తున్నట్లు ఖోఖో అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మడకా ప్రసాద్, మద్దినేని సత్య ప్రసాదులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికకు వచ్చు క్రీడాకారులు జనవరి 1 2010 తర్వాత జన్మించిన వారై ఉండాలన్నారు. అలాగే ఎత్తు సెంటిమీటర్లలో బరువు కేజీలలో 14 వయసు మొత్తం కలిపి 215 పాయింట్లు మించరాదన్నారు. క్రీడాకారులు జనన ధ్రువీకరణ పత్రమును తప్పక తీసుకురావాలని తెలిపారు. మరిన్ని వివరములకు 9848245468 నంబరును సంప్రదించగలరని తెలిపారు.

రోగులకు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి, కత్తివెన్ను మండలాల శ్రీ నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం బంటుమిల్లి రజక వీధిలో గల గంగానమ్మ గుడి వద్ద ఆయుర్వేద పితామహుడు ధన్వంతరి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నూతన కార్యవర్గం అధ్యక్షులు మాటూరి కుమార్, దేవరపల్లి శ్రీను చేతుల మీదగా ధనవంతరి చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేశారు. డాక్టర్ చేజర్ల సౌందర్య, డాక్టర్ ఎస్.లావణ్యల సమక్షంలో సంఘ నాయకులు పేషంట్లకు పళ్ళు రొట్టు పంచారు. సెక్రెటరీ మేడూరి సాయి, జాయింట్ సెక్రెటరీ జంపన సాయి, కోశాధికారి ముత్యాలపల్లి దుర్గారావు, దానిపర్తి బాబి, సంఘ కార్మికులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్లను ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ఆవిష్కరించారు. ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహించే వారోత్సవాల కు సంబంధించిన పోస్టర్లను ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఆవిష్కరించారు. వారం రోజులపాటు జరిగే కార్యక్రమంలో వ్యాసరచన వక్తృత్వం చిత్రలేఖనం క్విజ్ ఆటలు పాటలు పోటీలు నిర్వహించనున్నట్లు గ్రంథాలయ అధికారి జే ప్రభుదాస్ తెలిపారు.

జలక్రీడల విజేతలకు ఎంఎల్ఎ సత్కారం



విజేతలను సత్కరిస్తున్న ఎమ్మెల్యే రమేష్

ప్రజాశక్తి-అవనిగడ్డ : కయాకింగ్ కెనోయింగ్(జల క్రీడల) పోటీల్లో జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులను శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు ఘనంగా సత్కరించారు. శుక్రవారం అవనిగడ్డ ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఇటీవల గోవాలో జరిగిన జాతీయ స్థాయి కయాకింగ్ కెనోయింగ్ పోటీలలో ద్వితీయ స్థానం సాధించిన నాగాయలంకకు చెందిన నాగిడి గాయత్రి, తతీయ స్థానం పొందిన నాగిడి భార్గవి, వన్ ఫ్లస్ వన్ కు అర్హత సాధించిన నాగిడి అశ్వినిని ఎమ్మెల్యే పుష్పగుచ్చాలు శాలువా లు కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా కోచ్ ని శిక్షణ పొందేందుకు ఆధునిక లైట్ వెయిట్ బోటుని అందించే దుకు సహకరించాలని క్రీడాకారిణి గాయత్రి ఎమ్మెల్యేని కోరారు. హెవీ వెయిట్ బోటు ద్వారా శిక్షణ పొందటం కష్టంగా ఉందని విదేశీ లైట్ వెయిట్ బోటును అందిస్తే మరిన్ని పతకాలు అందుకోగలనని గాయత్రి చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్పోర్ట్స్ అకాడమీ చైర్మన్ తో మాట్లాడి వాటిని సమకూర్చేందుకు కషి చేస్తానని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కుక్కల గడ్డ వీర వెంకటేశ్వరరావు, జెడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు

విద్యుత్ మోటార్లు అందజేత

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ ::రైతులు సాగునీటి కొరతను అధిగమించేందుకు ఎమ్మెల్యే వంశీ మంజూరు చేసిన మోటార్లను ఎర్రంశెట్టి రామాంజనేయులు రైతులకు అందజేశారు. బాపులపాడు మండలం బొమ్మలూరు గ్రామంలో పంట పొలాలకు నీరు తక్కువగా రావడంతో శ్రీ రామానుజ పంపింగ్ సొసైటీ రైతులు ఎమ్మెల్యే వంశీ దష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన ఆయన తన సొంత నిధుల నుండి సుమారు 3లక్షల విలువైన నాలుగు కొత్త హై స్పీడ్ ఆరంగుళాల మోటార్లను వాటికి కావలసిన కొత్త సామాన్లను సమకూర్చారు.అలానే నాలుగు మోటార్లకు సరిపోయే 63 కెవి ట్రాన్సారం కూడా అందించారు. ఎర్రంశెట్టి రామాంజనేయులు రైతులతో కలిసి శనివారం ఏలూరు కాలవ వద్ద మోటర్లు ట్రాన్సుర్లను బిగించి నీరు వదిలారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామానుజ పంపింగ్ సొసైటీ ప్రెసిడెంట్ గుల్లపల్లి వీర రాఘవయ్య, సొసైటీ సెక్రటరీ మునునూరి వెంకట కష్ణారావు, వైసిపి గ్రామ ప్రెసిడెంట్ దాసరి ఉదయరాజు, పార్టీ సెక్రటరీ పచ్చిగళ్ళ రంగారావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - గుడివాడ : విద్యుత్తు లైను మరమ్మతుల నిమిత్తం విద్యుత్తుకు అంతరాయం కలగనున్నట్లు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి రామకష్ణ శుక్రవారం తెలిపారు. గుడివాడ పట్టణంలో ఈనెల 11వ తేదీ శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

లబ్ధిదారుల సంక్షేమ పథకాల బోర్డుల ప్రదర్శన

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్రంలో పేద ప్రజల కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రతి కుటుంబానికి తెలియజెప్పడం కోసమే 'పల్లెకు పోదాం' కార్యక్రమాన్ని 'జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తెలిపారు. శుక్రవారం అవనిగడ్డ గ్రామంలో ఒకటవ సచివాలయం పరిధిలో 'పల్లెకు పోదాం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాలుగున్నర సంవత్సరాల కాలంలో అవనిగడ్డలోని ఒకటో సచివాలయం పరిధిలో లబ్ధిదారులకు అందజేసిన సంక్షేమ పథకాల బోర్డును ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ తుంగల సుమతి దేవి అధ్యక్షత వహించగా కార్యక్రమంలో జెడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, గ్రామ సర్పంచ్ గోరుముచ్చు ఉమా, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు పాల్గొన్నారు. ప్రజాశక్తి-చల్లపల్లి : సీఎం జగన్ అందిస్తున్న సంక్షేమ పరిపాలన కొనసాగేందుకు మరోసారి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఎన్నుకోవాలని జడ్పిటిసి రాజులపాటి కళ్యాణి కోరారు. శుక్రవారం సాయంత్రం చల్లపల్లి మండలం లక్ష్మీపురం గ్రామ సచివాలయం-2 పరిధిలో "వై ఏపీ నీడ్స్ జగన్" కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వైసీపీ అధ్యక్షులు శీరం వెంకట సత్యనారాయణ (నాని)వైసీపీ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొల్లూరి కోటేశ్వరరావు, ఎంపీటీసీలు మోపిదేవి ద్వారకానాథ్, నూకల వెంకటేశ్వరరావు, జేసీఎస్ మండల కన్వీనర్ యద్ద జగదీష్, వైసీపీ సీనియర్ నాయకులు రాజులపాటి శివప్రసాద్ పాల్గొన్నారు. ప్రజాశక్తి-ఘంటసాల : 'జగనే ఎందుకు కావాలి' అను కార్యక్రమం లంకపల్లిలో శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. మండల సచివాలయ కన్వీనర్ వేమూరి ప్రవీణ్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల మార్కెట్ కమిటీ చైర్మన్ వేమూరి వెంకట్రావు, జడ్పీటీసీ తుమ్మల మురళీకష్ణ, వైస్ ఎంపీపీ మాడెం నాగరాజు, మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు మస్తాన్ వలీ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



సాయం అందిస్తున్న బండి రామకృష్ణ

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : పుట్టుమూగ అయిన నిరుపేద కార్మికునికి జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ శుక్రవారం ఆర్థిక సహకారం, నిత్యవసరాలు అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ మచిలీపట్నం నియోజకవర్గ పరిధిలోని 26 వ డివిజన్ కు చెందిన పుట్టుమూగైన గండేపల్లి గోవిందరావు చిన్ననాటి నుండి కష్టపడి జీవనం సాగిస్తున్నారని ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకుని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కారణం చేత వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహకారం, నిత్యవసర వస్తువులు అందజేశామనిరామకృష్ణ తెలిపారు. దాతలు స్వచ్ఛంద సంస్థలు తమ వంతు బాధితునికి సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు,వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సమీర్, డివిజన్ ఇన్చార్జిలు ధీరం సుదర్శన్, పాల్గొన్నారు. అలాగే శనివారం హైదరాబాద్ లో జరిగే విశ్వరూప మహాసభ కు మచిలీపట్నం నుండి బయలుదేరి వెళ్ళుటకు గాను జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకష్ణ 10 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులుకొల్లూరి బసవ, బీడెల్లి మరియ కుమార్, శీలం శర్మ, మట్ట జయప్రకాష్, మట్ట గోపాలకష్ణ పాల్గొన్నారు.

బాణాసంచా విక్రయాలకు అనుమతులు

ప్రజాశక్తి - మొవ్వ : ఈనెల 11,12 తారీకులలో నిర్వహించుకునే దీపావళి పండుగ వేడుకలకు బాణాసంచా విక్రయాలకు మొవ్వ మండలంలో 13 మంది లైసెన్స్ కోసం దరఖాస్తులు దాఖలు చేసుకొనగా అనుమతులు అందజేశామని మండల రెవెన్యూ అధికారి సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్ శుక్రవారం తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను అనుసరించి నిర్దేశించిన స్థలాలలో మాత్రమే విక్రయాలు జరపాలన్నారు. పెదపూడిలో ఐదు దుకాణాలకు, మొవ్వ, కోసూరులలో రెండేసి చొప్పున, నిడుమోలులో మూడు, కాజలో ఒక దుకాణం ఏర్పాటుచేసి విక్రయాలు నిర్వహిస్తారని తెలిపారు.

త్వరలో ఫొటో ఓటర్ల జాబితా పరిశీలకుల రాక : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఫోటో ఓటర్ల జాబితా పరిశీలకులు త్వరలో జిల్లాకు రానున్న దృష్ట్యా సంబంధిత రికార్డులు సిద్ధంగా ఉంచుకొని అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి. రాజాబాబు ఎన్నికల అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులు, ఎన్నికల అధికారులు, క్షేత్రాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ఓటర్ల జాబితా పరిశీలన, సవరణ, భూముల రిజిస్ట్రేషన్ తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫోటో ఓటర్ల జాబితా పరిశీలన కోసం సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా భారత ఎన్నికల సంఘం నియమించిందన్నారు. వారు త్వరలో జిల్లాకు రానున్నారన్నారు. జిల్లాలోని ఈఆర్ఓలు ఏఈఆర్ఓలు బూత్ స్థాయి అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండి ఫోటో ఓటర్ల జాబితాకు సంబంధించి, ఫారం 6, 7, 8 దరఖాస్తులకు సంబంధించి కొత్తగా ఓటర్ల నమోదు, చేర్పులు, మార్పులు, తొలగింపులకు సంబంధించిన అన్ని రకాల రికార్డులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సజావుగా సిద్ధంగా ఉంచుకో వాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్ ఈఆర్ఓలు, ఏఈఆర్ఓ లు, మునిసిపల్ కమిషనర్లు, తహసీల్దారులు, ఎంపీడీవోలు, బియెల్వోలు తదితర అధికారులు పాల్గొన్నారు.

సుబ్బారావుకు సత్కారం

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండల పరిషత్ అభివద్ధి అధికారిగా పని చేసి ప్రస్తుతం గుడివాడ డిఎల్పిఓగా పదోన్నతి పొందిన కటికల వెంకట సుబ్బారావు అభినందన – సన్మాన కార్యక్రమం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణం వద్ద శుక్రవారం ఘనంగా జరిగింది. ఘంటసాల మండల పరిషత్ అభివద్ధి అధికారిగా సుబ్బారావు 9 సంవత్సరాలు పని చేశారని, రాజకీయ పక్షాలు, ప్రజలను సమన్వయపరుచుకుని మండల అభివద్ధికి ఎంతగానో కషి చేశారని పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేమూరి రజని కుమారి, జడ్పీటీసీ తుమ్మల మురళీకష్ణ, ఘంటసాల మార్కెట్ కమిటీ చైర్మన్ వేమూరి వెంకట్రావు, సర్పంచ్ బి.వెంకటేశ్వరమ్మ, వైస్ ఎంపీపీలు కుంపటి నాగేంద్ర బాబు, మాడెం నాగరాజు, తహసీల్దార్ బి.రామానాయక్, ఎండిఓ చిన్న రాట్నాలు, జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకష్ణ పాల్గొన్నారు.

ఆలయంలో చోరీ

ప్రజాశక్తి-కోడూరు : ఉల్లిపాలెం శ్రీమన్నారాయణ ఆలయంలో గురువారం అర్ధరాత్రి దొంగలు బీభత్సం సష్టించారు. ఆలయ ప్రధాన ద్వారాల తాళాలు పగలగొట్టిన దొంగలు రాజ్యలక్ష్మి, గోదాదేవి అమ్మవారి ఉపాలయాల్లో విలువైన బంగారం వెండి ఆభరణాలు చోరీ చేశారు. అమ్మవార్లకు పూజలకు వినియోగించే వెండి పాత్రలు, దేవేరుల మంగళ సూత్రాలు అపహరణ జరిగాయి అని ఆలయ అధికారులు తెలిపారు. అవనిగడ్డ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్ రమేష్ ఘటన స్థలాన్ని పరిశీలించి ఆలయ పర్యవేక్షకులు రంగాచార్యుల వద్ద, ఆలయం వద్ద, విధులు నిర్వహించే సిబ్బంది వద్ద చోరీకి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ ఎందుకు ఏర్పాటు చేయలేదని ఆలయ నిర్వాహకులను సిఐ ప్రశ్నించారు. క్లూస్ టీం ద్వారా దర్యాప్తు చేపట్టనున్నట్లు సిఐ తెలిపారు. ఘటనా స్థలాన్ని కోడూరు ఎస్సై రాజేంద్ర ప్రసాద్, జెడ్పిటీసీ యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ పరిశీలించారు.

వీరవల్లి రైల్వే గేటును వెంటనే పునరుద్ధరించాలి : ఆళ్ల

ప్రజాశక్తి హనుమాన్‌జంక్షన్: జాతీయ రహదారి నుంచి రంగన్నగూడెం, మల్లవల్లి పారిశ్రామికవాడకు వెళ్లే రహదారిలో వీరవల్లి వద్ద ఉన్న రైల్వేగేటు కొంతకాలంగా మూసివేయడంతో స్థానికులు, ప్రయాణికులతో పారిశ్రామికవాడకు వెళ్లేవారు ఇబ్బందులెదుర్కొంటున్నారని,వెంటనే దానిని పునరుద్ధరించాలని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకష్ణ కోరారు. రైల్వేగేటు మరమ్మత్తుల కోసమని నవంబరు 4న మూసివేశారని, దీంతో ప్రయాణికులు, వీరవల్లి, రంగన్నగూడెం, కొమ్మూరు, మల్లవల్లి గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. చెరుకు సీజన్ మొదలవుతున్న నేపథ్యంలో సమస్యను పరిష్కరించకుంటే రైతులతో కలిసి రైల్వే గేటు వద్ద నిరసన చేపడతామని ఆళ్ళ హెచ్చరించారు.

14 నుండి పుస్తక ప్రదర్శన

• ప్రతిరోజూ సాహిత్య కార్యక్రమాలు • పుస్తకాలపై పది శాతం రాయితీ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ (విబిఎఫ్ఎస్) ఆధ్వర్యంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఈ నెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు నగరంలోని బుక్ ఫెస్టివల్ సొసైటీ కార్యాలయంలో పుస్తక ప్రదర్శనను నిర్వహించనున్నట్లు సొసైటీ అధ్యక్ష, కార్యదర్శిలు మనోహర్ నాయుడు, కె.లక్ష్మయ్య తెలిపారు. గవర్నరుపేటలోని బుక్ ఫెస్టివల్ సొసైటీ కార్యాలయంలో శుక్రవారం ఉదయం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుస్తక ప్రదర్శన సందర్భంగా ప్రతిరోజూ వివిధ సాహిత్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పుస్తకాల అమ్మకాలపై పది శాతం రాయితీ కల్పించనున్నట్లు చెప్పారు. 14వ తేదీ ఉదయం 10.30 గంటలకు ప్రారంభ సభ గవర్నరుపేటలోని బుక్ ఫెస్టివల్ సొసైటీ కార్యాలయంలో జరుగుతుందన్నారు. పుస్తక ప్రదర్శనను సిసిఎల్ఎ అడిషనల్ డైరెక్టర్ ఏ.మహ్మద్ ఇంతియాజ్, ప్రారంభిస్తారని ముఖ్యఅతిధిగా కేంద్ర సంగీత నాటక అకాడమి బహుమతి గ్రహీత డాక్టర్ దీర్ఘాసి విజయభాస్కర్, ఆత్మీయ అతిధులుగా ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంస్థ కార్యదర్శి డాక్టర్ రావి శారద, కామ్రేడ్ జిఆర్‌కె అండ్ పోలవరపు సాంస్కృతిక సమితి నిర్వాహకులు గోళ్ల నారాయణరావు పాల్గొంటారన్నారు. 15వ తేదీన సాయంత్రం ఆరు గంటలకు ముళ్లపూడి హాస్య రచనలపై సదస్సు ఉంటుందని ఈ కార్యక్రమంలో డాక్టర్ సి.హెచ్. సుశీలమ్మ ప్రసంగిస్తారని ఆత్మీయ అతిథిగా నండూరి రాజగోపాల్ పాల్గొంటారని తెలిపారు. 16వ తేదీ సాయంత్రం ఆరు గంటలకు తెలుగు నాటక సాహిత్యం అనే అంశంపై జరిగే సదస్సుకు డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు ప్రధాన ప్రసంగం ఉంటుందని, ఆత్మీయ అతిధిగా డాక్టర్ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ పాల్గొంటారన్నారు. 17వ తేదీన జన రంజక కవిత్వం అనే అంశంపై జరిగే సదస్సుకు ఆత్మీయ అతిధిగా చలపాక ప్రకాష్ పాల్గొంటారని డాక్టర్ రావి రంగారావు ప్రధాన ప్రసంగం చేస్తారన్నారు. 18వ తేదీ జరిగే నేటి బాలల కోసం సాహిత్యం అనే అంశంపై వల్లూరి శివ ప్రసాద్ ప్రధాన ప్రసంగం చేస్తారని, భమిడిపాటి బాలా త్రిపుర సుందరి ఆత్మీయ అతిధిగా పాల్గొంటారని తెలిపారు. 19వ తేదీన సాహిత్యం అందించిన మహిళా చైతన్యం అనే సదస్సుకు వాడ్రేపు వీరలక్ష్మీదేవి ప్రధాన ప్రసంగం చేస్తారని, మందరపు హైమావతి పాల్గొంటారని తెలిపారు. 20వ తేదీ సాయంత్రం ఆరు గంటలకు జరిగే ముగింపు కార్యక్రమాకికి పద్మశ్రీ పురస్కార గ్రహీత దండమూడి సుమతీ రామమోహనరావు ముఖ్యఅతిథిగా పాల్గొంటారని, మల్లెతీగ సంపాదకులు కలిమిశ్రీ, వికీపీడియా నుండి షేక్ రెహమానుద్దీన్ అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ గౌరవాధ్యక్షుల బి.బాజ్జి, కోశాధికారి రవి, బుక్ ఫెస్టివల్ సొసైటీ సహాయ కార్యదర్శి గోళ్ల నారాయణరావు పాల్గొన్నారు.


బ్రోచర్‌ను విడుదల చేస్తున్న బుక్ ఫెస్టివల్ సొసైటీ సభ్యులు



ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-వన్‌టౌన్: దుర్గగుడి ఆధ్వర్యంలో శుక్రవారం మహామండపం ఆరో అంతస్తులో నిర్వహించిన ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని ఆలయ ఇఓ కెఎస్ రామారావు, చైర్మన్ కర్నాటి రాంబాబు తెలిపారు. విశ్వఆయుర్వేద పరిషత్, సురక్ష ఆయుర్వేద చికిత్సాలయం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో సీనియర్ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ రాజేశ్వరి వైద్య బృందం సేవలందించారు. ఆయుర్వేద వైద్య ప్రాముఖ్యతను, విశిష్టతను వివరిస్తూ ఆయుర్వేద వైద్యం వలన ప్రజలు మంచి ఆరోగ్యాన్ని ఎలా పొందవచ్చు, ప్రతి మనిషి సరైన ఆహారం, వ్యాయామం, నిద్ర ఈ మూడింటిని సక్రమంగా పాటించి సగం ఆరోగ్యం పొందవచ్చని తెలిపారు. అమ్మవారి దర్శనార్థం వచ్చే వారు ఉచిత ఆయుర్వేద క్యాంపును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహక ఇంజనీర్లు కోటేశ్వరరావు, లింగం రమాదేవి, ఆయుర్వేద వైద్యులు డా. సాహితి, డా.ధరణి కుమార్, డా.సత్య ప్రశాంత్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ప్రజాశక్తి-భవానీపురం: భవానీపురం పరిధిలోని 11 కెవి టీచర్స్ కాలనీ ఫీడర్ లైన్ల మరమ్మతుల్లో భాగంగా ఈనెల 11వ తేదీ శనివారం ఉదయం 8 నుండి 10 గంటల వరకూ టీచర్స్ కాలనీ, అప్నా బజార్ రోడ్, ఇందిరా ప్రియదర్శిని కాలనీ, దర్గా ప్లాట్స్, 450 ఎస్ఎఫ్‌టి ప్లాట్స్‌లలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ విజయవాడ టౌన్ బి.వి.సుధాకర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

చిత్రకారుడు జగన్మోహనరావుకు అవార్డు

ప్రజాశక్తి-భవానీపురం: ప్రముఖ సామాజిక చిత్రకారుడు, గిరిజన గీతశిల్పి బొండా జగన్మోహనరావుకు మహాత్మాగాంధీ గ్లోబల్ పీస్ అవార్డు 2023 లభించింది. భోపాల్‌కు చెందిన ద గ్లోబల్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఈ అవార్డును బొండాకు అందచేసింది. అనివార్య కారణాల వల్ల అవార్డుల కార్యక్రమానికి వెళ్లలేకపోయిన ఆయన పోస్టు ద్వారా అవార్డును అందుకున్నారు. ఇప్పటికే బొండా జగన్మోహనరావు వేసిన పెయింటింగ్‌లకు వందకు పైగా జాతీయ, అంతర్జాతీయ అవార్డులు వరించాయి. మహాత్మాగాంధీ అవార్డు లభించడం పట్ల చిత్రకారులు, ప్రముఖులు జగన్మోహనరావుకు అభినందనలు తెలిపారు.



విద్యార్థులకు వాలీబాల్ పోటీలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని లిటిల్ ఏంజెల్ పాఠశాల ఆవరణలో శుక్రవారం వికాస్ తరంగణి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ నెల 12వ తేదీ త్రిదండి చిన్న జీయర్ స్వామివారి జన్మదిన సందర్భంగా ఈ పోటీలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. వాలీబాల్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు వికాస తరంగిణి జగ్గయ్యపేట అధ్యక్షుడు శ్రీరామ్ విజయలక్ష్మి బహుమతులు అందజేశారు.



నేటి నుంచి రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలు

13 ఉమ్మడి జిల్లాల నుంచి 400 మంది మల్లయోధుల రాక



ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: విజయవాడ రూరల్ మండలం నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఎస్‌జిఎఫ్ఎపి) అంతర్ జిల్లాల అండర్-19 రెజ్లింగ్ (కుస్తీ) పోటీలను నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వజ్రాల భూపాల్ రెడ్డి చెప్పారు. ఈ పోటీలకు రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాల నుంచి సుమారు 40 మంది మల్లయోధులు రానున్నట్లు తెలిపారు. రాష్ట్ర పాఠశాల క్రీడా సమాఖ్య ఈ ఏడాది అండర్-19 రెజ్లింగ్ టోర్నమెంట్‌ను నున్న హైస్కూల్‌కు కేటాయించిందన్నారు. స్కూల్ గేమ్స్ అంతర్ జిల్లాల రెజ్లింగ్ పోటీలను పురస్కరించుకుని నున్న జడ్పీ హైస్కూల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోటీల వివరాలను హెచ్ఎం వెల్లడించారు. పోటీల నిర్వహణకు రాష్ట్ర క్రీడా ప్రాధికారసంస్థ (శాప్), ఎన్‌టిఆర్ జిల్లా క్రీడా ప్రాధికారసంస్థ (డిఎస్ఎ) సహకారం అందిస్తోందన్నారు. పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర జట్టుకు ఎంపిక చేస్తామని తెలిపారు. పోటీల ప్రారంభోత్సవానికి గన్నవరం ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్, విద్యాశాఖ కమిషనర్ ఎస్ సురేష్‌కుమార్, సమగ్ర విద్యా రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ బి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ ఢిల్లీరావు, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ జి,భానుమూర్తిరాజు తదిరులు హాజరవుతారని ఆయన వివరించారు. ఈ సమావేశంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్లు టి.విజయవర్మ, ఎస్.రవిప్రసాద్, టి.శ్రీలత, స్టాఫ్ సెక్రటరీ పి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.



దీపావళి వేడుకలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: విజయవాడ వన్‌టౌన్‌లోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్) లోని ఎంబీఏ విభాగంలోని విద్యార్థినీ విద్యార్థులు శుక్రవారం ముందస్తుగా దీపావళి పండుగ వేడుకలను ఘనంగా నిర్వ.హించారు. రానున్న మూడు రోజులు కళాశాలకు సెలవు ప్రకటించడంతో ముందస్తుగానే దీపావళి పండుగను శుక్రవారం నాడే కళాశాలలో జరుపుకున్నారు. విభాగాధిపతి డాక్టర్ వి. విజయ దుర్గాప్రసాద్ విద్యార్థుల నిర్దేశించి దీపావళి పండుగ ప్రాముఖ్యతను వివరించారు. దేశంలో చాలా రాష్ట్రాలు దీపావళిని ఐదు రోజుల పండుగగా జరుపుకుంటారని తెలియజేశారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులతో పాటు అధ్యాపకులు, విభాగాధిపతి డాక్టర్ వి .విజయ దుర్గా ప్రసాద్ మరియు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ పతంజలి శాస్త్రి తదితరులు పాల్గొని చిచ్చుబుడ్డిలు, టపాసులు, కాకర పువ్వు ఒత్తులు వెలిగిస్తూ పండుగను ఎంతో ఆనంద ఉత్సాహాలతో జరుపుకున్నారు.

రేపు సాఫ్ట్ టెన్నిస్ జట్ల ఎంపిక

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఎన్టీఆర్ జిల్లా సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 12 తేదీన జిల్లా సబ్ జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ జట్ల ఎంపికలు ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలోని టెన్నిస్ కాంప్లెక్స్ లో నిర్వహిస్తున్నట్లు జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి కె.దిలీప్ ప్రసన్న బాబు తెలిపారు. ఎంపికైన జట్లు నవంబర్ 25, 26 తేదీల్లో కాకినాడలో జరుగనున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్షిప్ మరియు రాష్ట్ర జట్ల ఎంపికల్లో పాల్గొంటాయన్నారు. 2008 సంవత్సరం లేదా తరువాత జన్మించిన వారు అర్హులన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు 12వ తేదీ ఉదయం 8 గంటలకు జన్మదిన దవికరణ పత్రం, ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీతో పాటు నాలుగు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో హాజరుకావాలని పేర్కొన్నారు.



14, 15 తేదీలో ఎపిపిఎస్‌సి సిపిటి పరీక్ష

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఈ నెల 14, 15 తేదీల్లో ఆరు సెషన్లలో ఏపీపీఎస్సీ-కంప్యూటర్ ప్రొఫిషయన్సీ టెస్ట్ (సీపీటీ) జరగనున్న నేపథ్యంలో పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని డీఆర్‌వో ఎస్‌వి నాగేశ్వరరావు సూచించారు. జిల్లాకు సంబంధించి ఎస్‌వీటీ ఇన్ఫోటెక్ పరీక్షా కేంద్రంలో మొత్తం 604 మంది పరీక్ష రాసేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాల్సి ఉందన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి గంట ముందే చేరుకోవాలని, 5 నిముషాలు గ్రేస్ పీరియడ్ ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు ఒరిజనల్ హాల్ టికెట్‌తో పాటు గుర్తింపు కార్డు తీసుకురావాలని సూచించారు. సమావేశంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధికారులు జె.యశోద, సీహెచ్ దీప్తి తదితరులు హాజరయ్యారు.

చదువుతో పాటు ఆటలూ ముఖ్యం

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: చదువుతో పాటు ఆటల్లో కూడా ప్రతిభ కనబరిస్తే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి మరింత ఆస్కారం ఉంటుందని, ఆటల ద్వారా శారీరక, మానసిక ఉల్లాసం పొందవచ్చని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్.సురేష్ కుమార్ అన్నారు. 67వ రాష్ట్రస్థాయి పాఠశాల క్రీడా సమాఖ్య అండర్-14 బాలుర, బాలికల హ్యాండ్‌బాల్, సెపక్ తక్రా అండర్-14, 17, 19 బాలికల క్రీడా పోటీలను శుక్రవారం పటమట కేబీసీ బాయ్స్ ఉన్నత పాఠశాలల్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్ష ద్వారా రూ. 7 కోట్లు క్రీడానిధులు మంజూరు చేశామన్నారు. వ్యాయామోపాధ్యాయులు తమ పాఠశాలల నుంచి కనీసం ఒక్క విద్యార్థినైనా జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనేలా కృషి చేయాలన్నారు. ఎమ్మెల్సీ టి.కల్పలత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడా పోటీలకు అత్యంత ప్రాముఖ్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏఎస్పీడీ డా. కె.వి.శ్రీనివాసులురెడ్డి, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల డీఈవోలు సి.వి.రేణుక, తాహెరా సుల్తానా, రాష్ట్ర స్కూల్ గేమ్స్ కార్యదర్శి జి. భానుమూర్తిరాజు, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ యలమంచిలి రవి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పాఠశాల విద్యా శాఖ కమిషనర్ సురేష్‌కుమార్